www.quicktodaynews.com
RNI NO : TELTEL/2023/86487

# క్విక్ టుడే

QUICK TODAY DAILY
తెలుగు దిన పత్రిక

## విలేకరులు కావలెను

పత్రిక ప్రారంభించిన అనతికాలంలోనే అత్యంత ప్రజాదరణ పొందిన క్విక్ టుడే తెలుగు దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణలోని అన్ని జిల్లాలకు స్టాఫ్ రిపోర్టర్లు కావలెను.
అనుభవం కలిగిన వారికి మాత్రమే ప్రాధాన్యం.
తగిన గౌరవ వేతనం ఇవ్వబడును.

వివరాలకు వెంటనే సంప్రదించగలరు 8886460073 8125972476 క్విక్ టుడే

EDITOR : GILLALA BUCHI REDDY | సంపుటి : 1 సంచిక : 179 | గురువారం, మార్చి 21 2024 | వెల : 3 రూ/.. | పేజీలు - 8



- అధ్యక్ష ఎన్నికల్లో మరోమారు విజయంతో ఫోన్‌కాల్
- ఇరుదేశాల మధ్య సత్సంబంధాల కొనసాగింపునకు అంగీకారం
- ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెస్కీకి కూడా మోడీ ఫోన్
- యుద్ధ నివారణ చర్యలపై ఇరు దేశాల నేతల చర్చ

## రష్యా అధ్యక్షుడు పుతిన్‌కు మోడీ అభినందనలు

**న్యూఢిల్లీ, (క్విక్ టుడే) :** రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్‌కి ప్రధాని నరేంద్ర మోదీ బుధవారం ఫోన్ కాల్ చేశారు. అధ్యక్ష పదవికి పుతిన్ తిరిగి ఎన్నికైనందుకు ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. మోదీ తాజా ఫోన్ కాల్ రెండు దేశాల మధ్య బంధాన్ని బలోపేతం చేయడానికి ఉపయోగపడుతుందని నిపుణులు అంటున్నారు. ఈ సందర్భంగా ప్రధాని మోదీ రష్యా ప్రజల శాంతి, పురోగతి, శ్రేయస్సును ఆకాంక్షించారు. ఇరువురు నాయకులు రానున్న రోజుల్లో భారత్, రష్యాల మధ్య బంధాన్ని బలోపేతం చేయడంపై ప్రధానంగా దృష్టి సారించారు. వారు రెండు దేశాల మధ్య ఉన్న సమస్యలపై ప్రధానంగా చర్చించినట్లు తెలుస్తోంది. ప్రధాని మోదీ తన ఎక్స్ అకౌంట్లో ఇందుకు సంబంధించిన పోస్ట్ చేశారు. 'రష్యా అధ్యక్షుడు పుతిన్‌తో మాట్లాడాను. రష్యన్ ఫెడరేషన్ అధ్యక్షుడిగా తిరిగి ఎన్నికైనందుకు అభినందనలు తెలియజేశాను. రాబోయే రోజుల్లో భారత్-రష్యా ప్రత్యేక, విశేష వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని మరింత విస్తరించేందుకు కలిసి పనిచేయడానికి నిర్ణయించాం' అని ఆయన ఎక్స్‌లో పేర్కొన్నారు. అధ్యక్ష ఎన్నికలలో పుతిన్ అద్భుతమైన విజ యం సాధించారు. 70 శాతం ఎలక్టోరల్ ప్రొటోకాల్‌ల ప్రాసెసింగ్ ఆధారంగా అత్యధికంగా 87.17 శాతం ఓట్లు సాధించి, పుతిన్ దేశ నాయకుడిగా తన స్థానాన్ని పదిలం చేసుకున్నారు. రన్నరప్‌గా నిలిచిన కమ్యూనిస్ట్ పార్టీ అభ్యర్థి నికోలాయ్ ఖరిటోనోవ్ 4.1 శాతం ఓట్లు పొందగా, న్యూ పీపుల్ పార్టీకి చెందిన వ్లాడిస్లావ్ దావన్‌కోవ్ 4.8 శాతంతో మూడో స్థానంలో నిలిచారు. ఈ ఎన్నికల్లో రిమోట్ ఎలక్ట్రానిక్ ఓటింగ్‌ని ఉపయోగించారు. మొదటిసారిగా దీనిని అమలు చేశారు. ఇకపోతే ఏడాదికిపైగా సాగుతున్న ఉక్రెయిన్ - రష్యా యుద్ధ నేల అధినేతలతో ప్రధాని మోదీ బుధవా

మిగతా 4లో...



## తెలంగాణ గవర్నర్‌గా రాధాకృష్ణన్ ప్రమాణం

### హాజరైన సిఎం రేవంత్, పలువురు మంత్రులు

**హైదరాబాద్, (క్విక్ టుడే) :**
తెలంగాణ గవర్నర్‌గా సీపీ రాధాకృష్ణన్ ప్రమాణస్వీకారం చేశారు. రాజ్‌భవన్‌లో రాష్ట్ర హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఆలోక్ అరాధే ఆయనతో ప్రమాణం చేయించారు. ప్రస్తుతం ఝార్ఖండ్ గవర్నర్‌గా ఉన్న రాధాకృష్ణన్.. అదనంగా తెలంగాణ బాధ్యతలు స్వీకరించారు. రాధాకీస్ణన్ తెలంగాణకు ఇప్పుడు మూడో గవర్నర్ కావడం విశేషం. ఇప్పటి వరకు బాధ్యతలు చేపట్టిన ముగ్గురు కూడా తమిళనాడు వారే కావడం మరో విశేషం. తమిళిసై రాజీనామా నేపథ్యంలో రాష్ట్రపతి ద్రౌపదీముర్ము ఆయన్ను నియ మించిన విషయం తెలిసిందే. ఈ ప్రమాణస్వీకార



కార్యక్రమానికి సీఎం రేవంత్‌రెడ్డి, పలువురు మంత్రులు, ప్రజాప్రతినిధులు హాజరయ్యారు. 1957 మే 4న జన్మించిన సీపీ రాధాకృష్ణన్.. తమిళనాడులోని కోయంబత్తూరు లోక్‌సభ స్థానం నుంచి రెండు సార్లు భాజపా తరుపున ఎంపీగా ఎన్నికయ్యారు. తమిళనాడు భాజపా రాష్ట్ర అధ్యక్షుడిగానూ పనిచేశారు. 2016 నుంచి 2019 వరకు ఆల్ ఇండియా కాయర్ బోర్డ్ ఛైర్మన్‌గా సేవలందించారు. తమిళనాడు భాజపా సీనియర్ నాయకుల్లో ఒకరిగా గుర్తింపు పొందారు. 2023 ఫిబ్రవరి 18 నుంచి ఝార్ఖండ్ గవర్నర్‌గా బాధ్యతలు నిర్వహిస్తున్నారు. తెలంగాణతో పాటు పుదుచ్చేరి లెఫ్టినెంట్

మిగతా 4లో...

## రైతులంటే మీకెందుకింత చిన్నచూపు

- కాంగ్రెస్ ప్రభుత్వంపై కెటిఆర్ విమర్శలు



**హైదరాబాద్, (క్విక్ టుడే) :** రైతులంటే కాంగ్రెస్ ప్రభుత్వానికి ఎందుకింత చిన్నచూపు అని భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ ఎక్స్ వేదికగా సీఎం రేవంత్‌రెడ్డిని ప్రశ్నించారు. పంటలు ఎండుతున్నా పట్టించుకోలేదని.. వడగళ్లు ముంచెత్తినా కన్నెత్తి చూడటం లేదని విమర్శించారు. దిల్లీ పెద్దల చుట్టూ ప్రదక్షిణలు తప్ప.. గల్లీలో రైతుల కన్నీళ్లు కనిపించవా? వాళ్ల ఆర్తనాదాలు వినిపించవా? ఎన్నికల గోల తప్ప.. ఎన్నో కష్టాలు పడుతున్న శ్రామికులపై కనికరం లేదా? సీట్లు, ఓట్ల పంచాయితీ తప్ప.. అన్నదాతలు

మిగతా 4లో...

## హెూలీ వేడుకలకు ముస్తాబవుతున్న అయోధ్య రామాలయం



**అయోధ్య, (క్విక్ టుడే) :** ఐదువందల ఏళ్ల తర్వాత.. అయోధ్యలో హెూలీ పూర్ణిమ వేడుకలు ఘనంగా జరగనున్నాయి. ఈ వేడుకలు చరిత్రలో నిలిచిపోనున్నాయి. మార్చి 25వ తేదీన జరగబోయే హెూలీ వేడుకలకు అయోధ్య రామాలయం ముస్తాబవుతోంది. ఆ రోజున ఆలయానికి విచ్చేసే భక్తులంతా.. బాలురాముని‌తో కలిసి హెూలీ వేడుకలు జరుపుకోనున్నారు. ఈ పర్వ దినం రోజున ఆలయ కమిటీ.. రామ్ లల్లా కు 56 రకాల వంటకాలను నైవేద్యంగా సమర్పించనున్నారు. ఈ నైవేద్యాన్ని భక్తులకు ప్రసాదంగా పంచిపెట్టనున్నారు.

మిగతా 4లో...

## తొలివిడత ఎన్నికలకు నోటిఫికేషన్ విడుదల

- ఎప్రిల్ 19న జరిగే ఎన్నికలకు నామినేషన్లు షురూ
- 17 రాష్ట్రాలు, నాలుగు కేంద్రపాలిత ప్రాంతాలు
- మొత్తం 102 లోక్‌సభ స్థానాలకు ఎన్నికలు





**న్యూఢిల్లీ, (క్విక్ టుడే) :** ఏప్రిల్ 19న పోలింగ్ జరగ నున్న లోక్‌సభ తొలి విడత ఎన్నికల కోసం నోటిఫికేషన్ విడుదలైంది. ఈ మేరకు కేంద్ర ఎన్నికల సంఘం నోటిఫికేషన్ జారీ చేసింది. నోటిఫికేషన్ జారీతో బుధవారం నుంచే నామినేషన్‌ల పక్రియ ప్రారంభం అయ్యింది. బీహార్ మినహా తొలి విడత లోక్‌సభ ఎన్నికలు జరిగే మిగితా 20 రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల్లో నామినేషన్ దాఖలుకు ఈ నెల 27 వరకు అవకాశం ఇచ్చారు. బీహార్‌లో మాత్రం మార్చి 28 వరకు నామినేషన్‌ల దాఖలుకు అవకాశం కల్పించారు. బీహార్ మినహా మిగితా 20 రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల్లో మార్చి 28న నామినేషన్‌ల స్క్రూటినీ నిర్వహించనున్నారు. బీహార్‌లో మార్చి 30న నామినేషన్‌ల స్క్రూటినీ జరగనుంది. బీహార్ మినహా మిగితా 20 రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల్లో మార్చి 30 నామినేషన్‌ల ఉపసంహరణకు తుదిగడువు. బీహార్‌లో నామినేషన్‌ల ఉపసంహరణకు ఏప్రిల్ 2 వరకు అవకాశం ఇచ్చారు. జూన్ 6తో సాధారణ ఎన్నికల పక్రియ సంపూర్ణంగా ముగియనుంది. తొలి విడతలో 17 రాష్ట్రాలు, నాలుగు కేంద్రపాలిత ప్రాంతాల్లోని మొత్తం 102 లోక్‌సభ స్థానాలకు పోలింగ్ జరగనుంది. అందులో తమిళనాడులోని మొత్తం 39 స్థానాలు, రాజస్థాన్‌లోని 12 స్థానాలు, ఉత్తరప్రదేశ్‌లోని 8 స్థానాలు, మధ్యప్రదేశ్‌లోని 6 స్థానాలు, ఉత్తరాఖండ్, అసోం, మహారాష్ట్ర ల్లోని ఐదేసి స్థానాలు,

మిగతా 4లో...

## సికింద్రాబాద్‌లో కిషన్ రెడ్డి ఓటమే లక్ష్యం

- దానంను అభ్యర్థిగా నిలిపేందుకు కసరత్తు
- చేరికలతోనూ దూకుడు పెంచుతున్న రేవంత్

**హైదరాబాద్,మార్చి20 (క్విక్ టుడే) :** రానున్న వారంత రోజుల్లో తెలంగాణ కాంగ్రెస్లోకి మరిన్న చేరికలు ఉంటాయని భావిస్తున్నారు. ప్రధానంగా పెద్ద సంఖ్యలో ఎమ్మెల్యేలు చేరబోతున్నారని సంకేతాలు వస్తున్నాయి. తాజాగా చేరిన దానం నాగేందర్‌ను సికింద్రాబాద్ పార్లమెంట్ బరిలో నిలపాలని కాంగ్రెస్ యోచిస్తున్నట్లు సమాచారం. బిజెపికి చెందిన కేంద్రమంత్రి కిషన్ రెడ్డి ఓటమి లక్ష్యంగా కాంగ్రెస్ పావులు కదుపుతున్నట్లు తెలుస్తోంది. దానం నాగేందర్ అయితేనే కిషన్ రెడ్డిని ఓడించవచ్చని రేవంత్ రెడ్డి భావిస్తున్నట్లుగా తెలుస్తోంది. అందుకే తొలుత దానంను చేర్చుకునేందుకు పావులు కదిపారు. ఈ విషయాన్ని కాంగ్రెస్ అధిష్టానంతో చర్చించి ఖరారు చేసే పనిలో రేవంత్ ఢిల్లీ వెళ్లారు. ఇప్పటివరకు కేవలం మాజీలకు మాత్రమే పరిమితమైన వలసలు సిట్టింగ్‌ల వరకు వచ్చేశాయి. రేవంత్ సర్కార్ కూలిపోతుందంటూ చేసిన వ్యాఖ్యలు సీఎం రేవంత్ రెడ్డిని అలర్ట్ చేసినట్టు కనిపిస్తున్నాయి. సిట్టింగ్ ఎంపీలు వెంకటేష్ నేత, పసునూరి దయాకర్, రంజిత్ రెడ్డి



కాంగ్రెస్ పార్టీలో చేరిపోయారు. లోక్‌సభ ఎన్నికల ముందు వారు పార్టీ మారడం అంత కలవరపెట్టే విషయం కాదు. కానీ ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో గెలిచిన బీఆర్ఎస్ సిట్టింగ్ ఎమ్మెల్యే దానం నాగేందర్ కూడా పార్టీ మారడం పార్టీ పెద్దలను ఆందోళనకి గురిచేస్తోంది. ఆయనపై చర్యలు తీసుకోవాలంటూ స్పీకర్ కి ఫిర్యాదు చేశారు. మరోవైపు దానం బాటలోనే ఇంకెంతమంది ఎమ్మెల్యేలు పార్టీని

మిగతా 4లో...

## మంత్రిపొన్నం కాల్ రికార్డ్

- సోషల్ మీడియాలో వైరల్
- అధికారిపై చర్యలకు సిఎస్‌కు ఫిర్యాదు



**హైదరాబాద్, (క్విక్ టుడే) :**
**ప్రజాదేశం :** మంత్రి పొన్నం ప్రభాకర్ కాల్ రికార్డింగ్ సామాజిక మాధ్య మాల్లో

మిగతా 4లో...



## మరో రెండురోజులు చల్లటి వాతావరణం

**హైదరాబాద్, (క్విక్ టుడే) :** మండుతున్న ఎండలకు జనం అల్లాడుతున్న తరుణంలో చల్లగాలులు, చిరుజల్లులు తెలుగు రాష్ట్రాల

మిగతా 4లో...

# భారీగా పట్టుబడ్డ పేలుడు పదార్థాలు

## - అంతర్ రాష్ట్ర చెక్ పోస్ట్ వద్ద తనిఖీలు - నల్లగొండ జిల్లా ఎస్పి చందనా దీప్తి





**నల్లగొండ జిల్లా ప్రతినిధి మార్చి 20 (క్విక్ టుడే) :** పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల కోడ్ అమలులో భాగంగా జిల్లా ఎస్పి ఆదేశాల మేరకు నాగార్జున సాగర్ అంతర్ రాష్ట్ర చెక్ పోస్ట్ వద్ద వాహన తనిఖీలు మిర్యాలగూడ డిఎస్పీ రాజశేఖర రాజు పర్యవేక్షణలో సీఐ నాగార్జున సాగర్ బీసన్న, ఎస్ఐ సంపత్, హెచ్‌సీ వెంకటేశ్వర్లు, హెచ్.జి దౌలా లు వాహన తనిఖీలు నిర్వహిస్తుండగా. బుధవారం తెల్లవారుజామున 4.30 గంటలకు ఒంగోలు మార్కాపూర్ నుంచి హైదరాబాద్ నార్సింగ్ వైపు వెళ్ళే AP 02 X 8272 నంబర్ గల వ్యాన్‌ను తనిఖీ చేయగా అందులో ఏటువంటి ఆధారాలు లేని 1450 కిలోల జిలెటిన్ స్టిక్స్, 3000 మీటర్ల పొడవు గల సేఫ్టీ ఫీజ్, వాహనానికి లైసెన్స్ లేకుండా తరలిస్తున్నట్లు గమనించి వ్యాన్‌తోపాటు డ్రైవర్ నాగేంద్రబాబును అదుపులోకి తీసుకుని విజయపురి టౌన్ పోలీస్ స్టేషన్ లో పేలుడు పదార్థాల చట్టం కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టనైనదని తెలిపారు.

# ఏలూరు శ్రీనివాసరావుకి ఆత్మీయ సన్మానం



**భద్రాద్రి కొత్తగూడెం, క్విక్ టుడే (ప్రతినిధి) :** తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్ అసోసియేషన్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా యూనిట్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం ముగింపు వేడుకలు కొత్తగూడెం క్లబ్ లో అధ్యక్షులు సంఘం వెంకట పుల్లయ్య అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు ఏలూరు శ్రీనివాసరావు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహిళలు నేటి పోటీ ప్రపంచంలో టెక్నాలజీ తోని పోటీపడి మరి అన్ని రంగాలలో ముందుకు వెళ్తున్నారని మహిళలు ఉద్యోగాలలో రాజకీయాలలో కుటుంబ పోషణలో ముఖ్యపాత్ర పోషిస్తున్నారని ఉద్యోగస్తులైన మహిళా అధికారులు తమ ఉద్యోగ బాధ్యతలతో పాటు కుటుంబ పోషణ కూడా చూసుకుంటూ ముందుకు వెళ్తున్నారని వారి సహకారం ఓపికకు చేతులెత్తి మొక్కలని సూచించారు. అందరూ మహిళలకు కుటుంబ వ్యవహారాలలో ఉద్యోగ వ్యవహారాలలో సహకరించి వారికి ఉన్న సమస్యలను అర్థం చేసుకొని ముందుకు సాగాలని కోరారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో జిల్లా అధికారులలో సగభాగం మహిళలు ఉండటం జిల్లా పాలనాధికారిగా మహిళా జిల్లా నీ ముందుకు నడిపించడం పట్ల జిల్లా కలెక్టర్ ప్రియాంక అలా ని ప్రత్యేకంగా అభినందించారు. జిల్లాలో గెజిటెడ్ అధికారులు నాన్ గెజిటెడ్ అధికారులు ఉద్యోగులు ఉపాధ్యాయులు మహిళలు ఎక్కువ సంఖ్యలో ఉన్నారని వారందరి సహకారంతో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అభివృద్ధిలో నడుస్తుందని వివరించారు. మహిళా అధికారులకు రావలసిన కల్పించవలసిన సౌకర్యాలను ప్రభుత్వం కల్పించాలని వివరించారు. భద్రాద్రి కొత్తగూడెం గెజిటెడ్ అధికారులు సమావేశం కావడానికి వారి సమస్యలను చర్చించడానికి కనీసం యూనియన్ కార్యాలయాలు కూడా అందుబాటులో లేవని వాటిని ప్రభుత్వం మంజూరు చేయాలని సూచించారు ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా అధికారులకు వివిధ డిపార్ట్మెంట్లో పని చేసే మహిళా అధికారులకు వారి సేవలను గౌరవిస్తూ సన్మానించడం జరిగింది. అనంతరం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో ప్రభుత్వ నర్సింగ్ కళాశాలలో విద్యనభ్యసిస్తున్న పేద మహిళ విద్యార్థులకు సుమారు 40 మందికి నూతన వస్త్రాలు టీజీవో తరఫున బహూకరించటం జరిగింది. అనంతరం జరిగిన కార్యక్రమంలో గెజిటెడ్ అధికారులు నాన్ గెజిటెడ్ అధికారులు ఉద్యోగులు అన్ని సంఘాల నాయకులు సభ్యులు ఏలూరు శ్రీనివాసరావు ని ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో తెలంగాణ గెజిటెడ్ అధికారులు డాక్టర్ పి విజయ్ కుమార్ కార్యదర్శి కష్టాల వెంకటేశ్వర్లు కోశాధికారి బీదస్రు అసోసియేషన్ అధ్యక్షులు అబ్రహం డివిజన్ అధ్యక్షులు జై తిరుపతి కార్యదర్శి ఎన్ కనకదుర్గ మహిళా అధ్యక్షురాలు జిల్లా అధికారులు దుర్గమ్మ రుక్మిణి దేవి విజేత తిరుమలేష్ యు శ్రీనివాస్ ధన్సింగ్ ఎం శ్రీనివాస్ మోదుగ వెంకటేశ్వర్లు ఖమ్మం జిల్లా టీజీవో కార్యదర్శి యాదాద్రి టీఎన్జీవో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు అమర్ నేను రామారావు కార్యదర్శి చైతన్య భార్గవ్ వివిధ సంఘాల ఉద్యోగ నాయకులు అభిమానులు పాల్గొన్నారు.

# దివ్యాంగ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా




## దివ్యాంగ ఉద్యోగుల సంక్షేమ సంఘం డైరీ ఆవిష్కరణ జడ్పీ సీఈవో.ప్రేమ్ కరణ్ రెడ్డి

**నల్లగొండ జిల్లా ప్రతినిధి, మార్చి 20. (క్విక్ టుడే) :**

దివ్యాంగుల ఉద్యోగుల సమస్యల పరిష్కారం, సంక్షేమం కోసం కృషి చేస్తానని నల్లగొండ జడ్పి సీఈఓ ప్రేమ్ కరణ్ రెడ్డి అన్నారు. నల్లగొండ జడ్పీ సీఈవో కార్యాలయంలో సీఈవో ప్రేమ్ కరణ్ రెడ్డి చేతుల మీదుగా దివ్యాంగ ఉద్యోగ సంక్షేమ సంఘం డైరీ ని ఆవిష్కరించారు.

జడ్పీ సీఈఓ ప్రేమ్ కరణ్ రెడ్డి మాట్లాడుతూ దివ్యాంగ ఉద్యోగుల సంక్షేమ సంఘం డైరీ ని ఆవిష్కరించడం మంచి శుభ పరిణామం అని నా వంతుగా నా దృష్టికి వచ్చిన దివ్యాంగ ఉద్యోగుల సమస్యల పరిష్కారంతోపాటు సంక్షేమం కోసం పాటుపడతానని హామీ ఇచ్చారు. దివ్యంగా ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుల రుద్రక్షి శ్రీనివాస్ మాట్లాడుతూ ముఖ్యంగా దివ్యాంగ ఉద్యోగులకు ఎన్నికల విధులలో నిర్వహించలేని వారికి మినహాయింపు కల్పించడం, జీవో నెంబర్ 42 ప్రకారం అర్హులైన దివ్యాంగ ఉద్యోగులకు పదోన్నతులతో రిజర్వేషన్ కల్పించాలని, 2016 చట్టం ప్రకారం అనుసరించి సెక్షన్ 92 ప్రకారం దివ్యాంగులు పనిచేసే చోట వేధింపుల నుండి రక్షణ కల్పించే విధంగా అన్ని కార్యాలయాలకు అవగాహన కల్పించాలని జెడ్పి సీఈఓ ని కోరగా వారు సానుకూలంగా స్పందించారు అని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిరబోయిన లక్ష్మయ్య రాష్ట్ర పంచాయతీరాజ్ మినిస్ట్రీయల్ సంఘం రాష్ట్ర అధ్యక్షులు సత్యనారాయణ రెడ్డి, పంచాయతీరాజ్ మినిస్టియల్ సంఘం జిల్లా అధ్యక్షులు కొప్పు రాంబాబు, గౌరవ అధ్యక్షులు కంచర్ల అంజిరెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ బోయపల్లి వెంకటేశ్వర్లు, వైస్ ప్రెసిడెంట్ జేరుకుల తిరుపతయ్య, కోశాధికారి కాసర్ల లింగారెడ్డి ,సూపరిండెంట్ శ్రీలత రెడ్డి సురేందర్ రెడ్డ, జిల్లా పరిషత్ యూనిటీ అధ్యక్షులు నరేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

PLOTS FOR SALE



JANAGAON TOWN

SRI SAI RAM VENTURE

జనగామ జిల్లా కేంద్రం.. నర్మెట్ట రోడ్

చదరపు గజం రూ.4500 -6500

99592 02369

PVR CONSTRUCTIONS

HOUSE FOR SALE



INDEPENDENT HOUSE

EAST - 167 SQ. YADS & WEST - 156 SQ. YADS

NEAR JODIMETLA X ROAD, WARANGAL HIGHWAY, HYDERABAD

9885119830
7013672656
8106654775

PLOTS FOR SALE

JANAGAON TOWN

HANUMAKONDA ROAD

78930 45646
96769 74480

జన్మదిన, వివాహ పదవీ విరమణ శుభాకాంక్షలు

ఉద్యోగం, వ్యాపారం రియల్ ఎస్టేట్ బహిరంగ ప్రకటనలు

జయంతి, వర్ధంతి శ్రద్ధాంజలి, నిర్యాణము

అన్ని రకాల ప్రకటనల కోసం సంప్రదించండి

88864 60073
81259 72476

# కనగల్ హైస్కూల్ ఫిజికల్ డైరెక్టర్ ఎండీ సాజిద్ అలీ రోడ్డు ప్రమాదంలో మృతి



**నల్లగొండ, మార్చి 20 (క్విక్ టుడే) :** కనగల్ హై స్కూల్ ఫిజికల్ డైరెక్టర్ ఎండి సాజిద్ అలీ కనగల్ శివారులో రోడ్డు ప్రమాదంలో దుర్మరణం చెందాడు. గుర్రంపోడు మండల కేంద్రంలో మోడల్ స్కూల్లో పదవ తరగతి పరీక్ష డ్యూటీ ముగించుకుని తిరిగి నల్లగొండకు వెళుతుండగా అతను బైకును గడ్డి ట్రాక్టర్ ఢీ కొట్టింది. ప్రమాదంలో సాజిద్ అలీ తీవ్రంగా గాయపడ్డారు. 108 లో నల్లగొండ ఆసుపత్రికి తరలించగా వైద్యులు అప్పటికే మృతి చెందినట్లు వెల్లడించారు.

# చానల్స్, ప్రింట్ మీడియాలో ప్రసారమయ్యే రాజకీయ ప్రకటనలకు ఏం సి ఎం సి అనుమతి తప్పనిసరి



**నల్లగొండ జిల్లా ప్రతినిధి. మార్చి 20.(క్విక్ టుడే) :** పార్లమెంట్ ఎన్నికలలో భాగంగా ప్రచురితమయ్యే రాజకీయ ప్రకటనల పరిశీలన,పెయిడ్ న్యూస్ పరిశీలన కోసం మీడియా సర్టిఫికేషన్ మానిటరింగ్ కమిటీని ఏర్పాటు చేయడం జరిగిందని జిల్లా రెవెన్యూ అధికారి డి.రాజ్యలక్ష్మి తెలిపారు. పార్లమెంట్ ఎన్నికలలో భాగంగా జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఏర్పాటుచేసిన మీడియా సర్టిఫికేషన్, మానిటరింగ్ కమిటీ, మీడియా సెంటర్ ను బుధవారం ఆమె జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ప్రారంభించారు. ఈ సందర్భంగా డిఆర్ఓ డి.రాజ్యలక్ష్మి మాట్లాడుతూ మీడియా ఛానళ్ళలో ప్రసారమయ్యే రాజకీయ ప్రకటనలకు తప్పనిసరిగా ఎం సి ఎం సి ద్వారాముందస్తు అనుమతి తీసుకోవాలని తెలిపారు. ప్రింట్ మీడియాలో ప్రచురితమైన ప్రకటనలను, పెయిడ్ న్యూస్ పరిశీలించేందుకు ఎం సి ఎం సి పనిచేస్తుందని, దీంతో పాటు ఎన్నికలకు సంబంధించి సమాచారాన్ని మీడియా సెంటర్ ద్వారా ఎప్పటికప్పుడు మీడియా ప్రతినిధులకు తెలియజేయడం జరుగుతుందని వెల్లడించారు. ఎం సి ఎం సి మెంబర్ సెక్రటరీ ,డి పి ఆర్ ఓ యు. వెంకటేశ్వర్లు, మీడియా రిలేషన్స్ నోడల్ అధికారి, జిల్లా పరిశ్రమల శాఖ మేనేజర్ కోటేశ్వరరావు ,ఎంసీఎంసీ సభ్యులు, జిల్లా ఇన్ఫర్మేటిక్ అధికారి గణపతి రావు, సీనియర్ జర్నలిస్టు, ఎంసీఎంసీ సభ్యులు సేశాచార్యులు, గృహ నిర్మాణ శాఖ పిడి రాజకుమార్, ఎంసీఎంసీ సిబ్బంది ,మీడియా ప్రతినిధులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# గాలికుంటు వ్యాధి నిరోధక టీకాలు వినియోగించుకోవాలి



**గుండాల, క్విక్ టుడే :** యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల మండలంలోని తుర్కలషాపురం, సుద్దాల, గ్రామాలలో పశు వైద్య పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో ఉచిత గాలికుంటు వ్యాధి నిరోధక టీకాల శిబిరం ఏర్పాటు చేశామని రైతులు వినియోగించుకోవాలని మండల పశు వైద్యాధికారి డాక్టర్ ప్రత్యూష అన్నారు ఈ సీజన్లో వచ్చే వ్యాధులు నివారణ కోసమే ఈ గాలికుంటు వ్యాధి టీకాలు ఇస్తున్నామని రైతులు మీ పశువులకు తప్పనిసరి ఇప్పించాలని అన్నారు. ఈ శిబిరంలో 278 పశువులకు వైద్య సేవలు అందించామని తెలిపారు కార్యక్రమంలో సుద్దాల పశువైద్యాధికారి డాక్టర్ యాకూబ్, గోపాలమిత్రలు గోవింద్, నరేష్, శేఖర్, శీను, కృష్ణ, సోమశేఖర్, గ్రామ రైతులు పాల్గొన్నారు.

# వలస ఆదివాసి గ్రామంలో పర్యటించిన ఎంపీ ఓ వెంకటేశ్వరరావు



**భద్రాద్రి కొత్తగూడెం, క్విక్ టుడే :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పినపాక మండలం ఉప్పాక గ్రామ పంచాయతీలోని ఎర్రగుంట వలస ఆదివాసి గ్రామంలో ఎంపీ ఓ వెంకటేశ్వరరావు సెక్రటరీ అరుణశ్రీ అంగన్వాడి టీచర్స్ ఆధ్వర్యంలో ఎం పి ఓ వెంకటేశ్వరరావు పాల ప్యాకెట్లు నిత్యవసర వస్తువులు పంచిపెట్టడం జరిగింది . గ్రామంలో నెలకొన్న పారిశుద్ధ నీటి సమస్యలను స్థానికులను అడిగి తెలుసుకుని సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని తన పరిధిలో ఉన్న ప్రతి సమస్యను పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటానని గ్రామస్తులకు తెలపడం జరిగింది. ఈ సందర్భంగా గ్రామంలో పర్యటించిన అధికారి ఎంపిఓ వెంకటేశ్వరరావును పలువురు గ్రామస్తుల అభినందిస్తూ తమ సమస్యలపై ప్రత్యేక దృష్టిని సాధించిన వారికి కృతజ్ఞతలు తెలిపారు.

# అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్ నిర్మాణ స్థలం పరిశీలించిన బసవరాజు బృందం



**మణుగూరు, మార్చి 20, క్విక్ టుడే :**
మణుగూరు ప్రభుత్వ ఐటిఐ లో టాటా టెక్నాలజీ లిమిటెడ్ వారు నిర్మించనున్న అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్ నిర్మాణం కోసం స్థలాన్ని టాటా కంపెనీ రిప్రెసెంటేటివ్ బసవరాజు బృందం బుధవారం పరిశీలించారు. తెలంగాణ ప్రభుత్వం ఐటీఐ లలో ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని పెంపొందించడం కోసం తీసుకున్న నిర్ణయం లో భాగంగా ప్రభుత్వ ఐటిఐ లో ఏటీసీ సెంటర్ ఏర్పాటు చేయడానికి కావలసిన వసతుల గురించిచర్చించారు. రోజురోజుకు పెరుగుతున్న ఆధునిక సాంకేతికతను విద్యార్థులకు అందించాలని లక్ష్యంతో టాటా కంపెనీ తో ప్రత్యేక కేంద్రాలను ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. అందుకు కావలసిన స్థలం పర్యవేక్షించారు. ఏజెన్సీ విద్యార్థిని విద్యార్థులు అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం ఐటిఐ ప్రిన్సిపాల్ శ్రీనివాసరావు, మణుగూరు ఐటిఐ ప్రిన్సిపాల్ బి ప్రభాకర్, ట్రైనింగ్ అధికారి జి రవి, ఏటీఓ లు ఎం. శ్రీనివాసరావు, జీవీ కృష్ణారావు, నరసయ్య సిబ్బంది పాల్గొన్నారు.

# వాలీబాల్ పోటీలను ప్రారంభించిన ఎస్ డి ఇక్బాల్ హుస్సేన్



**పినపాక, మార్చి 20 క్విక్ టుడే :** పినపాక నియోజకవర్గం లోని కరకగూడెం మండలం కొత్తగూడెం గ్రామపంచాయతీలో శ్రీ ముసలమ్మ తల్లి జాతర మహోత్సవం సందర్భంగా 7 మండలాల స్థాయి (కరకగూడెం, పినపాక, తాడువాయి, మంగపేట, గుండాల, ఆళ్లపల్లి, ఏటూరు నాగారం,) మండలాల క్రీడాకారులకు వాలీబాల్ పోటీలు బుధవారం నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు ఒక ప్రకటన లో తెలిపారు. ఈ పోటీలకు ముఖ్యఅతిథిగా కరకగూడెం మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సయ్యద్ ఇక్బాల్ హుస్సేన్ హాజరై వారి బాల్ పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడలు మానసిక ఉల్లాసంతో పాటు స్నేహభావం పెంపొందిస్తాయని అన్నారు.అలాగే క్రీడల్లో గెలుపోటములు సహజమన్నారు. పోటీల్లో ఎవరు గెలిచిన, ఓడిన ముందు ముందు గెలుపు బాటలో ముందుంటారని అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు ఎర్రం పొట్టయ్య , తోలెం ప్రవీణ్ , కొమరం నాగేష్ , తోలెం సీతారాములు , తోలెం హరినాథం , కార్యకర్తలు యువకులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

# పార్లమెంట్ ఎన్నికల సామగ్రి పంపిణీ, రిసెప్షన్ కేంద్రాల తనిఖీ

### నల్లగొండ జిల్లా కలెక్టర్ దాసరి హరి చందన



**నల్లగొండ జిల్లా ప్రతినిధి మార్చి 20. (క్విక్ టుడే) :** పార్లమెంటు ఎన్నికల సందర్భంగా ఏర్పాటు చేయనున్న ఎన్నికల సామాగ్రి పంపిణీ, రిసెప్షన్ కేంద్రాలను జిల్లా కలెక్టర్ దాసరి హరిచందన తనిఖీ చేశారు. దేవరకొండ ప్రభుత్వ జూనియర్ కళాశాల లో ఏర్పాటు చేయనున్న డిఆర్సి రిసెప్షన్ కేంద్రాన్ని బుధవారం ఆమె తనిఖీ చేశారు. ఈ కేంద్రంలో స్ట్రాంగ్ రూమ్ భద్రత, వాహనాల పార్కింగ్ సామర్థ్యం, తదితర వివరాలను జిల్లా కలెక్టర్ అధికారుల ద్వారా అడిగి తెలుసుకున్నారు. కొండ భీమనపల్లి పరిధిలో ఉన్న అవుట్ డోర్ స్టేడియాన్ని సైతం ఆమె పరిశీలించారు. డిండి రోడ్ లో ఉన్న గిరిజన మహిళ డిగ్రీ కళాశాల హాస్టల్ క్యాంపస్ ను ఆకస్మికంగా తనిఖీ చేయడమే కాక, హాస్టల్ లో సౌకర్యాలు,లైబ్రరీ ,వంటశాల తదితర వాటిని తనిఖీ చేశారు. హాస్టల్ క్యాంపస్ ను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఈ సందర్భంగా ఆమె సూచించారు. జిల్లా కలెక్టర్ వెంట రెవెన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, దేవరకొండ ఆర్డిఓ శ్రీరాములు, తహసిల్దార్ సంతోష్ కిరణ్, మున్సిపల్ కమిషనర్ భాస్కర్ రెడ్డి తదితరులు ఉన్నారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాలను తక్షణమే ప్రారంభించాలి

### సిపిఎం జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్‌రెడ్డి



**నల్లగొండ జిల్లా ప్రతినిధి. మార్చి 20. (క్విక్ టుడే) :** రబీలో తక్షణమే వరి పంటను కొనుగోలు చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఇప్పటికే బోర్ల కింద సాగుచేసిన వరి ధాన్యం కటింగ్ చేస్తున్నారని అన్నారు. సగం వరి పంట వర్షాలు రాక ఎండి పోయినా నేటికీ కొనుగోలు కేంద్రాలను ప్రారంభించకపోవడంతో రైతులు మధ్య దళారీలకు తక్కువ ధరకు అమ్ముకోవాల్సిన పరిస్థితి వస్తుందని అన్నారు. యాసంగిలో సగ భాగం పంట ఎండి పోయినట్లు చెప్పారు. కొద్దిగా మిగిలిన కటింగ్ చేసిన ధాన్యాన్ని నిలువ చేయడానికి రైతుల వద్ద గోదాములు లేవన్నారు. ప్రభుత్వం తక్షణమే అన్ని గ్రామాల్లో ప్రభుత్వం నిర్ణయించిన మద్దతు ధరల బ్యానర్లను పెట్టాలని ప్రభుత్వాన్ని కోరారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం ప్రకటించిన బోనస్ కూడా ఈరబిలోనే ఇవ్వాలన్నారు. మద్దతులకు కొనుగోలు ధరలకు చేయని వారిపై ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని అన్నారు. ఎంత పంట సేద్యం చేశారు అందుకు అనుగుణంగా కొనుగోలు కేంద్రాలను తక్షణమే ప్రారంభించి, నిర్ణయించిన మద్దతు ధరలకు కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. తక్షణమే జిల్లాస్థాయిలో రాజకీయ పార్టీలతో, రైతు సంఘాలతో, మిల్లర్లతో జాయింట్ సమావేశం ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్ ను కోరారు.

# దేవాలయాలు మానసిక ప్రశాంతతకు నిలయాలు

### సూర్యాపేట ఎమ్మెల్యే, మాజీ మంత్రి గుంత కండ్ల జగదీశ్వర్ రెడ్డి





**నల్లగొండ జిల్లా ప్రతినిధి. మార్చి 20. (క్విక్ టుడే) :** దేవాలయాలు.. మానసిక ప్రశాంతత నిల యాలని, ప్రతి ఒక్కరు దేవాలయాలు విధిగా సందర్శించడం అలవర్చుకోవాలని మాజీ మంత్రి గుంతకల్ జగదీశ్వర్ రెడ్డి కోరారు.బుధవారం మాడుగులపల్లి మండలం మాచనపల్లి గ్రామంలో చెన్నకేశవ, సీతారామచంద్రస్వామి దేవాలయ, ధ్వజస్తంభ ప్రతిష్టాపన కార్యక్రమంలో మాజీ మంత్రివర్యులు, సూర్యాపేట శాసనసభ్యులు గుంటకండ్ల జగదీశ్ రెడ్డి తోపాటు నల్గొండ మాజీ శాసనసభ్యులు కంచర్ల భూపాల్ రెడ్డి , బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కంచర్ల కృష్ణారెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.. అనంతరం దేవాలయ కమిటీ, నాయకులను శాలువాలతో..సన్మానించారు... ఈ సందర్భంగా మాజీ మంత్రి గుంటకండ జగదీష్ రెడ్డి మాట్లాడుతూ.. దేవాలయాలు.. మానసిక ప్రశాంతతను, సత్ప్రవర్తనను,ఆధ్యాత్మిక చింతనను.. కలిగిస్తాయని,...భారతీయ..ధర్మాన్ని, సాంప్రదాయాలను కాపాడుకోవలసిన బాధ్యత నేటి యువతపై ఉన్నదని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ రేగట్టే మల్లికార్జున్ రెడ్డి, నల్గొండ మున్సిపల్ మాజీ చైర్మన్ మందడి సైదిరెడ్డి, నల్గొండ పట్టణ పార్టీ అధ్యక్షులు బోనగిరి దేవేందర్ కార్యదర్శి సంధినేని జనార్దన్ రావు.మాజీ కౌన్సిలర్ మెరుగు గోపి, స్థానిక నాయకులు. రాజుపేట మాజీ ఎంపీటీసీ దాసరి జానయ్య,మర్రి మదన్ మర్రి శీను.. దేవాలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# రైసు మిల్లర్లు మద్దతు ధరకు కొనుగోలు చేయాలి

### లేదంటే బాధ్యులైన రైస్ మిల్లులు సీజ్
### దక్షిణ తెలంగాణను నాశనం చేసిన కేసీఆర్
### రాష్ట్ర రోడ్లు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి



**నల్లగొండ జిల్లాప్రతినిధి. మార్చి 20. (క్విక్ టుడే ) :** రాష్ట్రంలో యాసంగి ధాన్యంను రైసు మిల్లర్లు మద్దతు ధరతో కొనుగోలు చేయాలని, లేదంటే బాధ్యులైన రైస్ మిల్లులు సీజ్ చేస్తామని రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి హెచ్చరించారు. బుధవారం మిర్యాలగూడలో ఆయన పలు దేవాలయాల ప్రారంభోత్సవంలో పాల్గొన్నారు. మిల్లుల వద్ద ఆగి రైతుల ధాన్యం కొనుగోలు జరుగుతున్న రుతెన్నులను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు తమకు మద్దతు ధర మేరకు ధాన్యం కొనుగోలు చేయడం లేదని రైతులుఫిర్యాదు చేశారు. స్పందించిన మంత్రి వెంకట్‌రెడ్డి వెంటనే డీఎస్‌వోతో ఫోన్‌లో మాట్లాడారు. తక్కువ ధరకి ధాన్యం కొంటున్న మిల్లు యజమాన్యంపై పిర్యాదు చేశారు. గ్రేడ్ ఏ 2,203, సాధారణ రకం 2183ధర నిర్ణయించిందని, మిల్లర్లు 1900నుంచి 2వేల వరకే కొనుగోలు చేస్తున్నారని రైతులు చెబుతున్నారని, అలాగే సన్న రకం ధాన్యం 2500వరకు కొనుగోలు చేయాలని వివరించారు. సన్న బియ్యాం ఎక్కువ ధరకు అమ్ముకుంటున్న మిల్లర్లు సన్న ధాన్యానికి ఎందుకు మద్దతు ధర ఇవ్వరంటు మండిపడ్డారు.

(మొదటి పేజీ తరువాయి)

## రష్యా అధ్యక్షుడు పుతిన్‌కు మోడీ అభినందనలు

రం సుదీర్ఘంగా మాట్లాడారు. ఇరు దేశాల మధ్య యుద్ధం కొనసాగుతున్న సమయంలో తొలుత రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్‌తో ఫోన్లో మాట్లాడి.. తరువాత ఉక్రెయిన్ దేశాధ్యక్షుడు వోలోదమిర్ జెలెన్స్కీతో ఫోన్లో సంభాషించారు. పీఎంవో తెలిపిన వివరాల ప్రకారం.. జెలెన్స్కీతో ప్రధాని మోదీ ఇరు దేశాల మధ్య సంబంధాల బలోపేతంపై ప్రధానంగా చర్చించినట్లు, ఉక్రెయిన్ – రష్యా యుద్ధాన్ని ఆపి దౌత్య చర్చలకు రావాలని మోదీ కోరినట్లు తెలుస్తోంది. శాంతియుత చర్చల కోసం భారత్ ఎప్పుడూ ముందుంటుందని ఆయన అన్నారు. ఇదిలా ఉండగా, ఉక్రెయిన్ ప్రజలకు భారత్ చేస్తున్న మానవతా సాయాన్ని అధ్యక్షుడు జెలెన్స్కీ ప్రశంసించారు. ఇరు దేశాలు ఎప్పటికీ పరస్పర సహకారం అందించుకోవాలని నిర్ణయించారు. 2023 మేలో జపాన్‌లోని హిరోషిమాలో జరిగిన జీ7 సదస్సు సందర్భంగా ప్రధాని మోదీ ఉక్రెయిన్ అధ్యక్షుడిని కలిశారు. ఉక్రెయిన్ – రష్యా యుద్ధం ప్రారంభమైన తర్వాత ఇరువురు నేతలు వ్యక్తిగతంగా భేటీ కావడం అదే తొలిసారి. జెలెన్స్కీకి ఫోన్ చేసే కంటే ముందే రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్‌కి
ప్రధాని నరేంద్ర మోదీ ఫోన్ చేశారు. అధ్యక్ష పదవికి పుతిన్ తిరిగి ఎన్నికైనందుకు ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. మోదీ తాజా ఫోన్ కాల్ రెండు దేశాల మధ్య బంధాన్ని బలోపేతం చేయడానికి ఉపయోగపడుతుందని నిపుణులు అంటున్నారు.

## తెలంగాణ గవర్నర్‌గా రాధాకృష్ణన్ ప్రమాణం

గవర్నర్‌గానూ ఆయనకు అదనపు బాధ్యతలు అప్పగించారు. రెండు చోట్లా పూర్తిస్థాయి గవర్నర్లను నియమించేంత వరకూ సీపీ రాధాకృష్ణన్ బాధ్యతలు నిర్వర్తిస్తారని రాష్ట్రపతి కార్యాలయం మంగళవారం విడుదల చేసిన ప్రకటనలో పేర్కొంది. ఇప్పటి వరకు తెలంగాణ గవర్నర్లుగా పనిచేసిన ఈఎస్ఎల్ నరసింహన్, తమిళిసై సౌందరరాజన్‌తోపాటు ప్రస్తుతం బాధ్యతలు చేపట్టిన సీపీ రాధాకృష్ణన్.. ముగ్గురూ తమిళనాడు వారే కావడం గమనార్హం.

## రైతులంటే మీకెందుకింత చిన్నచూపు

ఆత్మహత్యలు చేసుకుంటున్నా ఆదుకోరా అంటూ విమర్శలు సంధించారు. ప్రజాపాలన అంటే 24/7 ఫక్తు రాజకీయమేనా? పార్టీ ఫిరాయింపులపై ఉన్న దృష్టి.. పంటనష్టంపై లేదెందుకు? దెబ్బతిన్న పంటలను పరిశీలించే తీరిక లేదా? హైకమాండ్ చుట్టూ చక్కర్లు కొడుతున్న మీకు.. రైతుల సమస్యలు వినే ఓపిక లేదా? ఇంతకాలం పచ్చని పైర్లు ఎండుతున్నా.. సాగునీరు ఇవ్వడం చేతకాలేదు. ఇప్పుడు నష్టపోయిన పంటలకు పరిహారం ఇవ్వాలన్న మనసు రావడం లేదా? అన్నదాతలకు జరుగుతున్న అన్యాయంపై భారాస పోరాడుతూనే ఉంటుందని కేటీఆర్ పేర్కొన్నారు.

## తొలివిడత ఎన్నికలకు నోటిఫికేషన్ విడుదల

బీహార్‌లోని నాలుగు స్థానాలు, పశ్చిమబెంగాల్‌లోని మూడు స్థానాలు, అరుణాచల్ ప్రదేశ్, మణిపూర్, మేఘాలయల్లోని రెండేసి స్థానాలు, ఛత్తీస్‌గఢ్, మిజోరం, నాగాలాండ్, సిక్కిం, త్రిపుర, అండమాన్ నికోబార్ దీవులు, జమ్ముకశ్మీర్, లక్షద్వీప్, పుదుచ్చేరిల్లోని ఒక్కో స్థానం ఉన్నాయి. లోక్‌సభ ఎన్నికలకు సంబంధించి కేంద్ర ఎన్నికల సంఘం మార్చి 16న షెడ్యూల్ విడుదల చేసింది. మొత్తం ఏడు దశల్లో ఎన్నికలు జరగనున్నాయి. ఏప్రిల్ 19న తొలి విడత పోలింగ్, జూన్ 1న తుది విడత పోలింగ్ నిర్వహించనున్నారు. జూన్ 4న లోక్‌సభ ఎన్నికల ఫలితాలతోపాటు నాలుగు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు వెల్లడి కానున్నాయి.

### హోలీ వేడుకలకు ముస్తాబవుతున్న అయోధ్య రామాలయం

రామమందిరంలో హోలీ వేడుకలపై ట్రస్ట్ కార్యాలయ ఇన్ చార్జి ప్రకాష్ గుప్తా మీడియాతో మాట్లాడుతూ.. అయోధ్య అంతటా ఆనందోత్సాహం నెలకొందని తెలిపారు. హోలీ వేడుకల నిర్వహణకు రామమందిర ట్రస్ట్ సన్నాహాలు చేస్తుందన్నారు. హోలీ వేడుకల నేపథ్యంలో ఇక్కడ సాంస్కృతిక కార్యక్రమాలు కూడా నిర్వహించనున్నారు. కాగా.. అయోధ్య రామమందిరం నిర్మాణానికి 2020, ఆగస్టు 5న మధ్యాహ్నం 12 గంటల 44 నిమిషాల 40 సెకన్లకు శంకుస్థాపన చేశారు. ఈ ఏడాది జనవరి 22న ప్రధాని నరేంద్రమోదీ ఆలయాన్ని ప్రారంభించి, రామ్ లల్లా విగ్రహానికి ప్రాణప్రతిష్ట చేశారు. ప్రారంభోత్సవం జరిగిన మరునాటి నుంచీ నేటి వరకూ రామ్ లల్లాను దర్శించుకునేందుకు భక్తులు పెద్దసంఖ్యలో తరలి వస్తున్నారు. 2.77 ఎకరాల విస్తీర్ణంలో ఆలయ నిర్మాణాన్ని పూర్తి చేశారు. 70 ఎకరాల వరకూ విస్తరించి ఉన్న ఆలయంలో 5 మండపాలు, 12 ద్వారాలు ఉన్నాయి.

## సికింద్రాబాద్‌లో కిషన్ రెడ్డి ఓటమే లక్ష్యం

బీఆర్ఎస్ హైకమాండ్ పరిశీలనచేస్తోంది. ఫిరాయిస్తారు అని అనుమానం ఉన్న ఎమ్మెల్యేలను కేటీఆర్, హరీష్ రావులు బుజ్జగించే ప్రయత్నాలు చేస్తున్నారు. కానీ అధికారంలో లేకపోతే ఎలాంటి బుజ్జగింపులు అయినా పని చేయడం కష్టమన్న వాదన ఉంది. కాంగ్రెస్ లెజిస్టేచర్ పార్టీల్ని రెండుసార్లు బీఆర్ఎస్ చీఫ్ కేసీఆర్ తమ పార్టీలో విలీనం చేసుకున్నారు. తెలంగాణ ఏర్పడిన కొత్తలో బీఆర్ఎస్‌కు అరకొర మెజార్టీ లభించింది. ఆ సమయంలో ఓటుకు నోటు కేసు బయటపడటంతో .. ప్రభుత్వాన్ని పడగొట్టేందుకు ప్రయత్నిస్తున్నారని ఆరోపించి.. ఇతర పార్టీల ఎమ్మెల్యేల ను బీఆర్ఎస్ లో చేర్చుకున్నారు కేసీఆర్. ఆ సమయంలో ప్రజల మద్దతు లభించింది. దీనికి సాక్ష్యంగా 2018లో జరిగిన ముందస్తు ఎన్నికల ద్వారా తేలిపోయింది. పార్టీ ఫిరాయించిన వారిలో ఒకరిద్దరు తప్ప అందరూ గెలిచారు. కానీ రెండోసారి భారీ మెజార్టీతో గెలిచినప్పటికీ కేసీఆర్ మరోసారి కాంగ్రెస్ ఎమ్మెల్యేల్ని విలీనం చేసుకున్నారు.

## మంత్రిపొన్నం కాల్ రికార్డ్

కౌశిక్ రెడ్డికి పంపించారని విస్తృతంగా ప్రచారం జరిగింది. దీనిపై మంత్రి పొన్నం ప్రభాకర్ స్పందిస్తూ.. ఎమ్మార్వో పై తెలంగాణ సీఎస్ శాంతికుమారికి ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. తన ఫోన్ కాల్ రికార్డింగ్ చేసి ప్రతిపక్ష ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డికి పంపించారని, వెంటనే ఆ అధికారిపై శాఖపరమైన చర్యలు తీసుకోవాలని సీఎస్‌కు విజ్ఞప్తి చేసినట్లు వెల్లడించారు. కల్యాణలక్ష్మి చెక్కులను హుజురాబాద్ ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డితో పంపిణీ చేయించొద్దని మంతరి పొన్నం ప్రభాకర్ ఆదేశాలు జారీ చేశారు. ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి చేతుల మీదుగా ఒక్క లబ్ధిదారునికి కూడా కల్యాణలక్ష్మి చెక్కు అందిచొద్దన్నారు. గతంలో హుజురాబాద్ ఎమ్మెల్యేగా ఈటల రాజేందర్ ఉంటే.. ఎమ్మెల్సీగా ఉన్న కౌశిక్ రెడ్డి కల్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ చేశారని అధికారితో చెప్పారు పొన్నం. అయితే తమకు ప్రస్తుతం ఎమ్మెల్సీ లేదని.. పోటీ చేసి ఓడిన వ్యక్తి ఉన్నాడని చెప్పారు. అధికారులే కల్యాణలక్ష్మి చెక్కులు పంచాలని ఆదేశాలు జారీ చేశారు. లేదంటే స్థానిక సర్పంచ్ లేదా ఇతర ప్రతినిధులతో పంపిణీ చేయించాలన్నారు. కౌశిక్ రెడ్డి తమ ఎమ్మెల్యే కాదని, అధికార పార్టీకి చెందిన వ్యక్తి అంతకంటే కాదని అధికారితో చెప్పారు. కల్యాణలక్ష్మి చెక్కుల పంపిణీలో అధికారులకే పూర్తి స్వేచ్ఛనిస్తున్నామంటూ ఫోన్‌కాల్‌లో చెప్పారు. పొన్నం ప్రభాకర్ ఇలా మాట్లడిన తర్వాత ఆ చెక్కులు ఎమ్మెల్యేల చేతుల మీదుగానే పంపిణీ చేశారు. కానీ ఆడియో మాత్రం లీక్ అయింది. తన ఆడియోను రికార్డు చేసి.. బీఆర్ఎస్ నేతలకు ఇచ్చారని పొన్నం ప్రభాకర్ కు తెలిసింది. దీంతో ఆయన ఫైర్ అవుతున్నారు. తమ ప్రభుత్వంలో మంత్రి అనే భావన లేకుండా.. రికార్డు చేసి.. విపక్ష నేతలకు ఇవ్వడంపై ఆయన తీవ్ర ఆగ్రహం చెందుతున్నారు.

## మరో రెండురోజులు చల్లటి వాతావరణం

చల్లబడగా...మరోరెండురోజుల పాటు ఇదే పరిస్థితి కొనసాగనుందని వాతావరణశాఖ తెలిపింది. జార్ఖండ్ నుంచి కోస్తా ఒడిస్సా మీదుగా కొనసాగుతున్న ద్రోణి ప్రభావంతో బుధ, గురువారాల్లో ఉత్తర కోస్తాంధ్రలో కొన్నిచోట్ల, దక్షిణ కోస్తాంధ్రలో ఒకట్రెండు చోట్ల వర్షాలు కురిసే అవకాశం ఉందని హెచ్చరించింది. అల్లూరి జిల్లా, పార్వతీపురం మన్యం, విజయనగరం జిల్లాల్లో అక్కడక్కడ భారీ వర్షాలు సైతం కురవనున్నాయి. శ్రీకాకుళం, విజయనగరం, అనకాపల్లి జిల్లాల్లో పిడుగులు పడే అవకాశం ఉందని..ఉరుములతో కూడిన వర్షం పడేపుడు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని విపత్తుల నిర్వహణ సంస్థ హెచ్చరించింది. పొలాల్లో పనిచేసే రైతులు, వ్యవసాయ కులీలు, పశు-గొర్రెల కాపరులు చెట్ల క్రింద , బహిరంగ ప్రదేశాల్లో ఉండరాదని..సురక్షితమైన ప్రాంతాలకు తరలి వెళ్లాలని సూచించింది. జార్ఖండ్ నుంచి ఒడిశా మీదుగా ఉత్తర కోస్తాంధ్ర వరకు ఉన్న ద్రోణి బలహీన పడింది.

# సమరశీల పోరాటాలకు సిద్ధం కావాలి

### తిరందాసు గోపి స్ఫూర్తితో కార్మిక వర్గం తమ హక్కుల కోసం పోరాడాలి
### సిఐటియు నల్లగొండ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు చినపాక లక్ష్మీనారాయణ

**నల్లగొండ జిల్లా ప్రతినిధి. మార్చి 20. (క్విక్ టుడే) :** ఉమ్మడి నల్లగొండ జిల్లా కార్మికోద్యమ నాయకులు కామ్రేడ్ తిరందాసు గోపి స్ఫూర్తితో కేంద్ర ప్రభుత్వం కార్మిక వర్గ హక్కులపై చేస్తున్న దాడికి వ్యతిరేకంగా సమరశీల ఉద్యమాలకు సిద్ధం కావాలని సిఐటియు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు చినపాక లక్ష్మీనారాయణ, తుమ్మల వీరారెడ్డిలు పిలుపునిచ్చారు. బుధవారం స్థానిక దొడ్డి కొమురయ్య భవన్ లో ఉమ్మడి నల్లగొండ జిల్లా సిఐటియు జిల్లా అధ్యక్షులు కామ్రేడ్ తిరందాసు గోపి7వ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రప టానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో వారు మాట్లాడుతూ ఉమ్మడి నల్గొండ జిల్లాలో జరిగిన అనేక కార్మిక సమ్మె పోరాటాలలో ముఖ్యమైన పాత్ర నిర్వహించిన గొప్ప కార్మిక నాయకుడు తిరందాసు గోపి అని కొనియాడారు. కార్మిక చట్టాలను సాధారణ కార్మికులకు వివరించి కార్మిక వర్గాన్ని చైతన్యం చేయడంలో చురుకుగా వ్యవహరించారని అన్నారు. ఆయన లేని లోటు ఉమ్మడి నల్గొండ జిల్లా కార్మికోద్యమానికి తీరనిలోటని అన్నారు.నేడు కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి నాయకత్వంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం కార్మిక వర్గం పోరాడి సాధించుకున్న హక్కులను కాలరాస్తుందని విమర్శించారు. ప్రజల రెక్కల కష్టంతో పెరిగి పెద్దవైన ప్రభుత్వ రంగ సంస్థలను అంగట్లో సర్కులాగా కార్పొరేట్ శక్తులకు అప్పచెప్పుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. కార్మిక వర్గాన్ని చీలికలు పేలికలు చేయడానికి కుల మత ప్రాంతీయ తత్వాలను రెచ్చగొడుతూ భావిద్వేగాలతో రాజకీయాలు చేస్తుందని వీటికి వ్యతిరేకంగా గోపి స్ఫూర్తితో కార్మిక వర్గం ఐక్య పోరాటాలకు సిద్ధం కావాలని ఈ పార్లమెంటు ఎన్నికల్లో బిజెపిని గద్దెదించాలనిపిలుపునిచ్చారు. రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం కార్మిక




వర్గానికి ఎన్నికల్లో ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని 73 షెడ్యూల్ పరిశ్రమల్లో విడుదల చేసిన కనీస వేతనాలు జీవోలను సవరించాలని కోరారు .ఈ కార్యక్రమంలో రైతు సంఘం రాష్ట్ర నాయకులు బండా శ్రీశైలం, కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి పాలడుగు నాగార్జున, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఎండి సలీం, సిఐటియు జిల్లా కోశాధికారి బాణాల పరిపూర్ణ చారి, సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి దండం పెల్లి సత్తయ్య, నవతెలంగాణ జిల్లా ఇంచార్జ్ పుప్పాల మట్టయ్య, సిఐటియు జిల్లా నాయకులు పోలే సత్యనారాయణ, అద్దంకి నరసింహ, సలివొజు సైదాచారి, అవురేషు మారయ్య, పల్లె నగేష్, దాసోజు ప్రభుచారి తదితరులు పాల్గొన్నారు.

# 100 రోజుల్లో ఒరిగిందేమీ లేదు

### కాంగ్రెస్ ప్రభుత్వంలో వసూళ్లు, దందాలు తప్ప.. మాజీ మంత్రి గుంతకండ్ల జగదీశ్వర్ రెడ్డి

**నల్లగొండ జిల్లా ప్రతినిధి. మార్చి 20.( క్విక్ టుడే) :** 100 రోజుల కాంగ్రెస్ ప్రభుత్వంలో వసూళ్ళు,దందాలు,తప్ప ప్రజలకు ఒరిగిందేమి లేదని సూర్యాపేట శాసనసభ్యులు మాజీ మంత్రి గుంతకండ్ల జగదీశ్వర్ రెడ్డి ఘాటుగా విమర్శించారు. నల్లగొండ జిల్లా మిర్యాలగూడ మండలం యాద్గర్ పల్లి, గ్రామంలో ఎండిపోయిన పంట పొలాలను పరిశీలించారు. ఈ సందర్భంగా మీడియాతో మాజీ మంత్రి జగదీశ్వర్ రెడ్డి మీడియాతో మాట్లాడారు. సీఎం స్థాయి నుండి మంత్రులు, ఎమ్మెల్యేలు వసూళ్లకు పాల్పడుతూ ఢిల్లీకి మూటలు పంపుతున్నారు అని విమర్శించారు. నాగార్జునసాగర్ ఎడమ కాలువ కింద రెండు లక్షల ఎకరాల్లో పంటలు ఎండిపోయి రైతులు ఏడుస్తుంటే ఏ ఒక్క మంత్రికి ఎమ్మెల్యేలకు సోయలేదు ..రెండు తడులు నీళ్ళు అందిస్తే పంటలు గట్టెక్కేవి ,కానీ జిల్లా మంత్రులకు సోయిలేదు అను విమర్శించారు .రైస్ మిల్లర్లను ,క్రషర్ ఓనర్లను బెదిరిస్తూ వసూలు చేశారు అన్నారు జిల్లా మంత్రులు. ఇసుక దందాలో తలమునకులయ్యారు .మిల్లర్లతో మంత్రులు కుమ్మక్కు



కావడంతో రైతులకు తక్కువ ధరలు చెల్లిస్తూ మిల్లర్లు దోపిడీ మొదలుపెట్టారు అని అన్నారు. ఇంతవరకు ప్రభుత్వపరంగా ఒక ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని కూడా ప్రారంభించలేదు అన్నారు.కింటాకు 500 రూపాయల బోనస్ ఇస్తామన్న కాంగ్రెస్ హామీ ఏమైంది? అని ప్రశ్నించారు. ఇప్పటికైనా కళ్ళు తెరిచి నష్టపోయిన రైతులను ఆదుకోవాలి.మిల్లర్లతో మాట్లాడి రైతులకు మద్దతు ధర చెల్లించి ధాన్యం కొనుగోలు చేసేలా చర్యలు తీసుకోవాలి ..లేదంటే మంత్రులను గ్రామాల్లోకి రానివ్వం అని హెచ్చరించారు. పరిశీలించిన వారిలో ఎమ్మెల్సీ మంకెన కోటిరెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు నల్లపూస భాస్కరరావు, కంచర్ల భూపాల్ రెడ్డి,టిఆర్ఎస్ నేతలు విజయ సింహ రెడ్డి,శ్రీనివాసరెడ్డి,కంచర్ల కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# వింత వ్యాధితో సంచరిస్తున్న వీధి కుక్కలను పట్టుకోండి

### మున్సిపల్ కమిషనర్ కు సిపిఎం వినతి

**నల్లగొండ. మార్చి 20.( క్విక్ టుడే) :** పట్టణంలో వింత రోగాలతో వీధుల్లో సంచరిస్తు ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తున్న వీది కుక్కలను మున్సిపల్ వారు పట్టుకోవాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు దండెంపల్లి సత్తయ్య కోరారు.బుధవారం 11వ వార్డు సీపీఎం శాఖ ఆధ్వర్యంలో మున్సిపల్ కమిషనర్ కు ఆన్లైన్లో దరఖాస్తు చేసారు . ఈ సందర్భంగా సత్తయ్య మాట్లాడుతూ నలగొండ పట్టణంలోని 11వ వార్డు అర్బన్ కాలనీ కతాల్ గూడెంలో గత నెల రోజులుగా వీధిలో






సంచరిస్తున్న కుక్కలకు వణుకుడి రోగం వస్తున్నది అన్నారు . రోగాలు వచ్చిన కుక్కలు పిల్లలను కరిస్తే మరణాలు సంభవించే ప్రమాదం ఉన్నది అన్నారు. రోజు రోజుకు వీది కుక్కల సంఖ్య పెరిగిపోతున్నది అనేక మార్లు కుక్కలను పట్టుకపోవాలని మున్సిపల్ వారికి విజ్ఞప్తిచేసారు .తక్షణమే వింత రోగాలతో బాధపడుతున్న వీధి కుక్కలను మున్సిపాలిటీ వారు పట్టుకొని పోయి ప్రజల ప్రాణాలు కాపాడవలసిందిగా కోరారు.వినతిపత్రం సమర్పించిన వారిలో సిపిఎం పట్టణ కమిటీ సభ్యురాలు దండంపల్లి సరోజ శాఖ కార్యదర్శి పనస చంద్రయ్య సభ్యులు యాదయ్య మారయ్య కృష్ణ ఎల్లమ్మ నగేష్ ధనమ్మ తదితరులున్నారు.

# వంద రోజుల పాలనలో దందాలు తప్పా ప్రజలకు ఒరిగిందేమీ లేదు

**హైదరాబాద్ :** వంద రోజుల కాంగ్రెస్ పాలనలో వసూళ్ళు, దందాలు తప్పా ప్రజలకు ఒరిగిందేమీ లేదు. సీఎం స్థాయి నుంచి మంత్రులు, ఎమ్మెల్యేలు వసూళ్లకు పాల్పడుతూ ఢిల్లీకి మూటలు పంపుతున్నారని ఎమ్మెల్యే జగదీష్ రెడ్డి కాంగ్రెస్‌పై మండిపడ్డారు. బుధవారం నల్లగొండ జిల్లా మిర్యాలగూడ మండలం యాద్గర్‌పల్లి గ్రామంలో ఎండిపోయిన పంట పొలాలనుపరిశీలించి మాట్లాడారు.
నాగార్జునసాగర్ ఎడమ కాలువ కింద రెండు లక్షల ఎకరాల్లో



పంటలు ఎండిపోయి రైతులు ఏడుస్తుంటే ఏ ఒక్క మంత్రికి, ఎమ్మెల్యేలకు సోయలేదన్నారు. రెండు తడులు నీళ్లు అందిస్తే పంటలు గట్టెక్కేవి, కానీ, జిల్లా మంత్రులకు ఆ ఆలోచన లేదన్నారు. రైస్ మిల్లర్లను, క్రషర్ ఓనర్లను బెదిరిస్తూ డబ్బులు వసూలు చేశారని ఆరోపించారు.జిల్లా మంత్రులు ఇసుక దందాలో తలమునకులయ్యారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇంతవరకు ప్రభుత్వ పరంగా ఒక ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని కూడా ప్రారంభించలేదని మండిపడ్డారు.

## మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డిపై ఎంఐఎం నాయకుల ఆగ్రహం

**హైదరాబాద్ :** రాష్ట్ర మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డిపై ఎంఐఎం నాయకులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. సీఏఏ మీద కాంగ్రెస్ ప్రభుత్వం స్టాండ్ ఏంటని ఓ ముస్లిం నాయకుడు కోమటిరెడ్డిని ప్రశ్నించారు. ఆ నాయకుడి మెడలో ఎంఐఎం పార్టీ కండువా ఉండడంతో.. ఎంఐఎం నాయకులతో తాను మాట్లాడనని కోమటిరెడ్డి అన్నారు. మర్యాద ఇవ్వాలని కోమటిరెడ్డి ముస్లిం నాయకులకు సూచించారు. దీంతో కోపంతో ఊగిపోయిన సదరు నాయకుడు.. అసలు మీకు ఎందుకు రెస్పెక్ట్ ఇవ్వాలంటూ ప్రశ్నించారు.

అక్కడే ఉన్న పోలీసులు జోక్యం చేసుకొని ముస్లిం నాయకుడిని పక్కకు లాగి, పోలీసు వాహనంలో ఎక్కించుకుని స్టేషన్‌కు తరలించారు. వీరిపై చర్యలు తీసుకోవాలని కోమటిరెడ్డి అనుచరుడు ఒకరు పోలీసులకు సూచించినట్లు వీడియోలో రికార్డు అయింది.



# అలా అయితే పిఠాపురం నుంచి నేనే పోటీ చేస్తా..

## పవన్ కళ్యాణ్‌కు ఝలక్ ఇచ్చిన టీడీపీ నేత



**న్యూఢిల్లీ:** ఏపీ అసెంబ్లీ ఎన్నికల్లో పిఠాపురం హాట్ టాపిక్‌గా మారింది. జనసేన అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ ఇక్కడి నుంచి పోటీ చేస్తానని చెప్పడంతో టీడీపీలో అసమ్మతి చెలరేగింది. టీడీపీ మాజీ ఎమ్మెల్యే ఎస్వీఎస్ఎన్ వర్మకే పిఠాపురం టికెట్ ఇవ్వాలని ఆయన వర్గీయులు ఆందోళనలు చేశారు. దీంతో టీడీపీ అధినేత చంద్రబాబు కలుగజేసుకుని అసమ్మతిని చల్లార్చారు. కానీ ఇంతలోనే పవన్ కళ్యాణ్ నిర్ణయం మార్చారు. మోదీ, అమిత్ షా సూచిస్తే పిఠాపురం వదిలేసి కాకినాడ ఎంపీగా పోటీ చేస్తానని నిన్న జరిగిన మీటింగ్‌లో పవన్ ప్రకటించారు. కాకినాడ ఎంపీ అభ్యర్థి ఉదయ్‌ను పిఠాపురం ఎమ్మెల్యేగా పోటీ చేయిస్తానని తెలిపారు. ఇలా ఉన్నట్టుండి పవన్ కళ్యాణ్ తన మాట మార్చడంతో వర్మ సీరియస్ అయ్యారు. పవన్ కళ్యాణ్ తప్ప ఎవరు పోటీకి దిగినా టీడీపీ నుంచి తానే పోటీ చేస్తానని స్పష్టం చేశారు.సుమారు 20 ఏండ్లుగా టీడీపీ కోసం పనిచేస్తున్నా అని వర్మ తెలిపారు. టీడీపీ అధినేత చంద్రబాబు ఆదేశాలతో పవన్ కళ్యాణ్ కోసం తన సీటు త్యాగం చేశానని చెప్పారు. ఎంతో బాదతో ఈ స్థానాన్ని వదులుకున్నానని.. పవన్ గెలుపు కోసం కృషి చేస్తానని పేర్కొన్నారు. పిఠాపురంలో పవన్ తప్ప వేరే ఎవరొచ్చినా వాళ్ల పల్లకీ మోయనని తేల్చి చెప్పారు. పవన్ కళ్యాణ్ కాకుండా ఎవరు పోటీలోకి వచ్చినా.. తానే పిఠాపురం నుంచి ఎమ్మెల్యేగా పోటీ చేస్తానని స్పష్టం చేశారు. పవన్ ఎంపీగా వెళ్తే తనను పిఠాపురం నుంచి పోటీ చేయమని చంద్రబాబు సూచించారని కూడా చెప్పుకొచ్చారు.

# ఎన్నికల ఉల్లంఘన జరిగితే 'ఉస్తాద్ భగత్‌సింగ్' సినిమా నిర్వాహకులకు నోటీసులు

## : ఏపీ సీఈవో







**అమరావతి :** జనసేన అధినేత పవన్ కల్యాణ్ నటించిన 'ఉస్తాద్ భగత్ సింగ్' సినిమాను ఎన్నికల ప్రచారానికి వాడుకున్నట్లు తేలితే ఎన్నికల ఉల్లంఘన కింద నిర్వాహకులను నోటీసులు ఇస్తామని ఏపీ ఎన్నికల ప్రధానాధికారి ముఖేష్ కుమార్ మీనా అన్నారు. బుధవారం ఆయన ఎన్నికల నిబంధనలపై ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు.ఇటీవల విడుదలైన సినిమా ట్రైలర్‌లో జనసేన పార్టీ గుర్తు గాజు గ్లాస్ ప్రచారానికి వాడుకుంటున్నారని మీడియా అడిగిన ప్రశ్నకు ఆయన సమాధాన మిచ్చారు. సినిమా ట్రైలర్‌ను ఇంకా తాము చూడలేదని, ఒకవేళ ఉద్దేశపూర్తకంగా చిత్రీకరణ జరిగిందా? లేదా అనే అంశాన్ని పరిశీలించి ఉల్లంఘన జరిగితే నోటీసు జారీ చేస్తామని వెల్లడించారు. రాష్ట్రంలో ఎన్నికల కోడ్ అమలులోకి వచ్చిన తరువాత మూడురోజుల్లో 385 కేసులు నమోదు చేశామని ఆయన పేర్కొన్నారు.

46 మంది వాలంటీర్లు, కాంట్రాక్టు, రెగ్యులర్ ఉద్యోగులపై ఫిర్యాదులు రాగా వీరిలో 40 మంది వాలంటీర్ల సస్పెండ్ చేశామని, మరికొంతమందికి లీగల్ నోటీసులు ఇచ్చామని వివరించారు. రాష్ట్ర వ్యాప్తంగా 144 సెక్షన్ విధించామని, అనుమతి లేకుండా ప్రచారాలు,రోడ్‌షోలు చేయడానికి వీల్లేదని ఆయన స్పష్టం చేశారు. అనుమతి కోసం సువిధ యాప్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు .ఇటీవల పల్నాడులో ప్రధాని మోదీ పర్యటనలో జరిగిన భద్రత లోపంపై ఆయన స్పందిస్తూ ఆ అంశం ఎన్నికల సంఘం పరిధిలోకి రాదని, పీఎం భద్రత హోం మినిస్టర్, ఎస్‌పీజీ పరిధిలో ఉంటుందని వారే చర్యలు తీసుకుంటారని వివరించారు.

# జన్ అధికార్ పార్టీని కాంగ్రెస్‌లో విలీనం చేసిన పప్పు యాదవ్



**పాట్నా:** బీహార్ నాయకుడు పప్పు యాదవ్ లోక్‌సభ ఎన్నికలకు ముందు కీలక నిర్ణయం తీసుకున్నారు. జన్ అధికార్ పార్టీని కాంగ్రెస్‌లో విలీనం చేశారు. బుధవారం ఢిల్లీలో అధికారికంగా ఆ పార్టీలో చేరారు. రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ ఆశీస్సులతో తన పార్టీని కాంగ్రెస్‌లో విలీనం చేసినట్లు పప్పు యాదవ్ తెలిపారు. ప్రస్తుతం రాహుల్ గాంధీని మించిన ప్రత్యామ్నాయం లేదంటూ ఆయనను ప్రశంసించారు. ఆర్జేడీ అధ్యక్షుడు లాలూ ప్రసాద్ యాదవ్‌తో తనకు ఎలాంటి విభేదాలు లేవని తెలిపారు. లాలూ, కాంగ్రెస్‌తో కలిసి లోక్‌సభ ఎన్నికలతోపాటు 2025లో జరిగే బీహార్ అసెంబ్లీ ఎన్నికల్లో విజయం సాధిస్తామని అన్నారు.కాగా, పప్పు యాదవ్ గతంలో ఆర్జేడీ, సమాజ్‌వాదీ పార్టీ, లోక్ జనశక్తి పార్టీలో ఉన్నారు. పార్టీ వ్యతిరేక కార్యకలాపాల కారణంగా ఆర్జేడీ నుంచి ఆయనను బహిష్కరించారు. 2015 బీహార్ అసెంబ్లీ ఎన్నికలకు ముందు నితీష్ కుమార్, లాలూ ప్రసాద్ యాదవ్ కూటమికి వ్యతిరేకంగా జన్ అధికార్ పార్టీని ఆయన స్థాపిం చారు. మరోవైపు లాలూ ప్రసాద్ యాదవ్,
తేజస్వీ యాదవ్‌ను పప్పు యాదవ్ మంగళవారం కలిశారు. దీంతో ఆయన ఆర్జేడీ గూటి కి తిరిగి రావచ్చన్న ఊహాగానాలు వినిపించాయి. అయితే జన్ అధికార్ పార్టీని కాంగ్రెస్‌లో విలీనం చేసిన పప్పు యాదవ్ ఆ పార్టీలో చేరారు.

# సీఏ ఇంటర్, ఫైనల్ పరీక్షల షెడ్యూల్‌లో మార్పు



**న్యూఢిల్లీ:** లోక్‌సభ ఎన్నికల నేపథ్యంలో ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఛార్టెర్డ్ అకౌంటెంట్స్ ఆఫ్ ఇండియా(ఐసీఏఐ) కీలక నిర్ణయం తీసుకుంది. సీఏ ఫౌండేషన్, ఇంటర్, ఫైనల్ పరీక్షలను రీ షెడ్యూల్ చేసింది. సవరించిన షెడ్యూల్ ప్రకారం సీఏ ఇంటర్, గ్రూప్1 పరీక్ష మే 3, 5, 9 తేదీల్లో, గూప్ 2 పరీక్ష మే 11, 15, 17 తేదీల్లో నిర్వహించనున్నారు.
సీఏ ఫైనల్, గ్రూప్ 1 పరీక్షను మే 2, 4, 8 తేదీల్లో, గ్రూప్ 2 పరీక్షను మే 10, 14, 16 తేదీల్లో నిర్వహించనున్నారు. తాజా షెడ్యూల్‌లో ఎలాంటి మార్పు ఉండబోదని ఐసీఏఐ స్పష్టం చేసింది. మెంబర్స్ ఎగ్జామినేషన్.. ఇంట ర్నేషన్ ట్యాక్సేషన్ అసెస్‌మెంట్ పరీక్షను మే 14, 16 తేదీల్లో నిర్వహిస్తామని వెల్లడించింది. అభ్యర్థులు ఇతర వివరాల కోసం ఎప్పటికప్పుడు అనే వెబ్‌సైట్‌ను చెక్ చేసుకోవాలని సూచించింది.

## సింహంతో జూ కీపర్ టగ్ ఆఫ్ వార్ గేమ్.. ఎవరు గెలిచారంటే..? ఫన్నీ వీడియో



**న్యూఢిల్లీ:** సింహం అడవికే రారాజు. దాన్ని చూస్తేనే ఒంట్లో వణుకుపుడుతుంది. దాని గర్జన వింటే ఏకంగా ఆమడ దూరం పడిగెడతాం. అలా ంటిది ఓ వ్యక్తి ఏకంగా సింహంతో టగ్ ఆఫ్ వార్ ఆట ఆడాడు. షాక్ అవుతున్నారా..? మీ రు విన్నది నిజమే.జూ కీపర్ జే బ్రూవర్ అడ వికి రారాజైన సింహంతో టగ్ ఆఫ్ వార్ ఆడా డు. వీరి మధ్య జరిగిన ఉత్సాహభరితమైన ఈ ఆటకు సంబంధించిన ఫన్నీ వీడియో ఇప్పుడు నెట్టింట తెగ వైరల్ అవుతోంది. ఇది చూసిన నెటిజన్లు ఈ గేమ్‌లో ఎవరు విన్ అవుతారా అని ఆసక్తిగా ఎదురుచూశారు. అయితే, చివరికి మాత్రం సింహమే గెలిచింది. ఈ గేమ్‌లో తాను ఓడిపోయినట్లు జే బ్రూవర్ ఒప్పుకున్నాడు. నెక్స్ట్‌టైమ్ తప్పకుండా గెలుస్తా అంటూ తనకు తాను సర్ది చెప్పుకున్నాడు. ఈ 'లయన్ టగ్ ఆఫ్ వార్' వీడియో ఇప్పుడు నెటిజన్లను విశేషంగా ఆకట్టుకుంటోంది. వీడియోను షేర్ చేసిన ఒక్కరోజులోనే మూడు లక్షల మందికి పైగా వీక్షించారు. వేలల్లో లైక్స్ వచ్చాయి. ఇంకెందుకు ఆలస్యం మీరు కూడా ఈ వీడియోను చూసేయండి.

## కారును హెలికాప్టర్ మాదిరిగా మార్చిన వ్యక్తి.. అధికారులు ఏం చేశారంటే?



**లక్నో:** ఒక వ్యక్తి పాత కారును హెలికాప్టర్ మాదిరిగా మార్చాడు. గమనించిన ట్రాఫిక్ పోలీసులు దానిని స్వాధీనం చేసుకున్నారు. అలాగే నిబంధనలు ఉల్లంఘించినందుకు ఆ వ్యక్తికి జరిమానా విధించారు. ఉత్తరప్రదేశ్‌లోని అంబేద్కర్ నగర్‌లో ఈ సంఘటన జరిగింది. ఖజూరి బజార్‌లో నివసించే ఈశ్వర్ దీన్ వినూత్నంగా ఆలోచించాడు. తన కారును హెలికాప్టర్ మాదిరిగా తీర్చిదిద్దాడు. దానికి ఆ మేరకు రంగులు వేయించేందుకు వర్క్ షాపు నుంచి తీసుకెళ్లాడు.కాగా, హెలికాప్టర్ మాదిరిగా మార్చిన ఆ కారును ట్రాఫిక్ పోలీసులు అడ్డుకున్నారు. దానిని స్వాధీనం చేసుకుని పోలీస్ స్టేషన్‌కు తరలించారు. వాహన చట్టం నిబంధనలు ఉల్లంఘించినందుకు రూ.2,000 జరిమానా విధించారు. హెలికాప్టర్ మాదిరిగా ఉన్న తోక భాగాన్ని తొలగింపజేశారు. ఈశ్వర్ ఆ చలానా కట్టడంతో కారును విడిచిపెట్టారు.మరోవైపు వివాహ వేడుకలు, ఇతర కార్యక్రమాలకు అద్దెకు ఇచ్చి కొంత అదనంగా సంపాదించడం కోసం కారును హెలికాప్టర్ మాదిరిగా తీర్చిదిద్దినట్లు ఈశ్వర్ తెలిపాడు. తమ ప్రాంతంలో ఇలాంటి తరహా వాహనాలు చాలా ఉన్నాయని చెప్పాడు. దీని కోసం ఇప్పటికే సుమారు రూ.2.5 లక్షలు ఖర్చు చేసినట్లు అతడు వాపోయాడు.

## బీఆర్ఎస్ కార్యకర్తపై దాడి.. మెట్‌పల్లి జడ్పీటీసీ భర్తపై కేసు



**హైదరాబాద్ :** జగిత్యాల జిల్లా మెట్‌పల్లి జడ్పీటీసీ భర్త కాటిపల్లి శ్రీనివాస్ రెడ్డిపై కేసు నమోదైంది. వివరాల్లోకి వెళ్తే.. గతంలో బీఆర్ ఎస్ కార్యకర్త గొర్రె మల్లేశంపై జడ్పీటీసీ భర్త దాడికి పాల్పడ్డాడు. ఈ మేరకు బీఆర్ఎస్ నేతలు కల్వకుంట్ల సంజయ్, బాజిరెడ్డి గోవర్ధన్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. బీఆర్ఎస్ కార్యకర్తలపై దాడులకు పాల్పడితే సహించేది. లేదన్నారు. బీఆర్ఎస్ కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటామని వారు తెలిపారు.

## ఘోర బస్సు ప్రమాదం.. 14 మంది మృతి



**చైనా:** చైనా ఘోర బస్సు ప్రమాదం సంభవించింది. ఉత్తర చైనాలోని షాంగ్సీ ప్రావిన్స్ ప్రయాణికులతో వెళ్తున్న బస్సు ఎక్స్‌ప్రెస్‌వే టన్నెల్ బలంగా ఢీ కొట్టింది. ఈ ఘటనలో పది మందికి పైగా మృతి చెందారు. పదుల సంఖ్యలో ప్రయాణికులు గాయపడ్డారు.
స్థానిక మీడియా వెల్లడించిన వివరాల ప్రకారం.. హుబేయ్ ఎక్స్‌ప్రెస్‌వేపై మంగళవారం మధ్యాహ్నం 2:30 గంటల సమయంలో (స్థానిక కాలమానం ప్రకారం) ఈ ఘటన చోటు చేసుకుంది. సుమారు 51 మంది ప్రయాణికులతో వెళ్తున్న బస్సు టన్నెల్ ఇంటీరియర్ వాల్‌ను బలంగా ఢీ కొట్టింది. ఈ ఘటనలో 14 మంది అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. సుమారు 37 మంది ప్రయాణికులు తీవ్రంగా గాయ పడ్డారు. సమాచారం అందుకున్న సహాయక బృందాలు వెంటనే ఘటనాస్థలికి చేరుకొని క్షతగాత్రులను చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని ప్రమాదానికి గల కారణాలపై దర్యాప్తు చేస్తున్నారు.

## భారత ప్రజాస్వామ్యానికి రాబోయే లోక్‌సభ ఎన్నికలు కీలకం: సీతారాం ఏచూరి



**న్యూఢిల్లీ:** భారత్‌లోని లౌకిక , ప్రజాస్వామ్య వాదాన్ని పరీక్షించేందుకు రాబోయే లోక్‌సభ ఎన్నికలు కీలకమైనవని సీపీఎం ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి అన్నారు. ఎందుకంటే గడిచిన పదేళ్లలో ప్రజాస్వామ్య మూలస్తంభాలపై దాడి జరిగినట్లు ఆయన ఆరోపించారు. ప్రతిపక్ష ఇండియా కూటమికి పాపులారిటీ వస్తోందని, అయితే ఎన్నికల్లో అన్ని పార్టీలకు అవకాశం దొరకడం బట్టి భవిష్యత్తు ఉంటు ందన్నారు. ఈ దేశ అస్థిత్వవాదానికి రాబోయే ఎన్నికలు నిదర్శనంగా నిలుస్తాయన్నారు. లౌకిక ప్రజాస్వామ్య వాదాన్ని నిలుపుకుంటామా లేదా అన్న విషయం వచ్చే ఎన్నికల్లో తెలుస్తుందన్నారు. రాజ్యాంగ విలువలపై గత పదేళ్లు దారుణమైన దాడి జరిగిందన్నారు.రాజ్యాంగంలోని మూలస్తంభాలపై కూడా అటాక్ జరిగిందన్నారు.

## మహీంద్రా సరికొత్త ట్రాక్టర్.. ధర ఎంతో తెలుసా..?

**హైదరాబాద్ :** మహీంద్రా గ్రూపునకు చెందిన మహీ ంద్రా ట్రాక్టర్.. దేశీయ మార్కెట్లో ఓజా సిరీస్‌లో నయ ట్రాక్టర్‌ను అందుబాటులోకి తీసుకొచ్చింది. రైతులకు ఉపయోగపడే విధంగా తక్కువ బరువుతో రూపొందించిన 4 డబ్ల్యూడీ



మహీంద్రా ఓజా 3140 మాడల్‌ను ప్రస్తుత సీజన్‌ను దృష్టిలో పెట్టుకొని ప్రవేశపెట్టింది. 30-40 హెచ్‌పీ సామర్థ్యంతో రూపొందించిన ఈ ట్రాక్టర్ ప్రారంభ ధర రూ.7.35 లక్షలు.ఈ ధరలు తెలుగు రాష్ట్రాలకు సంబం ధించినవి. అడ్వాన్స్ గేర్ సిస్టమ్‌తో రూపొందించిన ఈ ట్రాక్టర్‌లో మొత్తంగా 24 గేర్లు ఉన్నాయి. చిన్న స్థాయి రైతులు సులభంగా, సురక్షితంగా వేగవం తం గా తమ భూమిని చదును చేసుకునే విధంగా దీనిని రూపొందించినట్లు కంపెనీ వర్గాలు వెల్లడ ించాయి. వచ్చే రబీ సీజన్‌లో ట్రాక్టర్లకు డిమాండ్ ఉంటుందని సంస్థ భావిస్తున్నది. అత్యాధునిక ప్రొజా, మైజా, రో బోజా వంటి టెక్నాలజీతో త యారైన ఈ మాడల్ పనితీరు చాలా మెరు గ్గావుంటుందని తెలిపింది.

## టీసీఎస్ ఉద్యోగులకు శుభవార్త.. పెరుగుతున్న వేతనాలు.. ఎంతో తెలుసా..?

TATA CONSULTANCY SERVICES

**న్యూఢిల్లీ :** దేశీయ ఐటీ దిగ్గజం టీసీఎస్ ఉద్యో గులకు శుభవార్తను అందించింది. ఈ ఏడాది ఉద్యోగుల వేతనాలను 7 శాతం నుంచి 8 శాతం వరకు పెంచబోతున్నట్లు ప్రకటించింది. ఆన్‌సైట్ స్టాఫ్ సిబ్బంది వేతనాలను 2-4 శాతం వరకు సవ రిస్తున్నట్లు వెల్లడించింది.అధిక పనితీరు కనబ రిచిన సిబ్బంది వేతనాలను మాత్రం 12 శాతం నుంచి 15 శాతం వరకు పెంచుతున్నట్లు తెలి పింది. పెరిగిన వేతనాలు ఏప్రిల్ 1 నుంచి అమ లులోకి రానున్నాయి. గడిచిన ఆర్థిక సంవత్సరంలో సంస్థ 6 శాతం నుంచి 9 శాతం వరకు సవరించిన సంస్థ ఈ సారి మాత్రం కొంతమేర తగ్గించింది.

## ఈ-స్కూటర్లు ప్రియం!

**న్యూఢిల్లీ :** ఎలక్ట్రిక్ స్కూటర్లు కొనుగోలు చేయా లనుకుంటున్నారా అయితే ఇప్పుడే కొనేయండి. లేకపోతే ఈ నెల చివరి నుంచి వీటి ధరలు పెరగనుండటంతో మీ జేబుకు మరిన్ని చిల్లులు పడే అవకాశాలున్నాయి. ఈవీల వినిమ యాన్ని ప్రోత్సహించడానికి కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఎలక్ట్రిక్ మొబిలిటీ ప్రమోషన్ స్కీం-2024లో



మార్పులు చేయడంతో ఈ స్కీం కింద సబ్సిడీలు తగ్గిపోనుండటంతో వాహన ధరలు పెంచడానికి సంస్థలు సిద్ధమవుతున్నాయి.వచ్చే నెల 1 నుంచి ద్విచక్ర వాహన విక్రయ సంస్థలు తమ వాహన ధరలను 10 శాతం వరకు పెంచనున్నాయని దేశీయ రేటింగ్ ఏజెన్సీ ఇక్రా వెల్లడించింది. ఇప్పు డిప్పుడే వీటికి ఆదరణ పెరుగుతున్న ప్రస్తుత తరు ణంలో ధరలు పెంచడం వల్ల అమ్మకాలపై ప్రతి కూల ప్రభావం చూపే అవకాశాలు కూడా ఉన్నా యని పేర్కొంది.గతంలో ప్రకటించి ఫేమ్-2 స్కీం గడువు ఈ నెల చివరినాటికి ముగియనుండటం ఇందుకు కారణమని తెలిపింది. ఈ స్కీం కింద ద్విచక్ర వాహనాలపై రూ.5 వేల నుంచి రూ.10 వేల వరకు సబ్సిడీ లభిస్తుండేది. ఈ స్కీం గడువు ముగియనుండటంతో వాహన విక్రయ సంస్థలు ఈ భారాన్ని కొనుగోలుదారుడిపై వేయనుండటంతో వీటి ధరలు పెరిగే అవకాశం ఉన్నదని ఇక్రా ప్రతినిధి ఒకరు తెలిపారు.


## మహబూబ్‌నగర్‌లో గ్లోబల్‌లాజిక్ శాటిలైట్ ఆఫీస్



**హైదరాబాద్ :** భారత్‌లో తన వ్యాపార విస్తరణలో భాగంగా హిటాచీ గ్రూపునకు చెందిన గ్లోబల్‌లాజిక్ తా జాగా మహ బూ బ్‌న గర్‌లో శాటిలైట్ కా ర్యా లయాన్ని ప్రారంభించింది.

# ఏఐ మానవ మేధను అధిగమించదు : మస్క్ అంచనాను తోసిపుచ్చిన ఏఐ గాడ్‌ఫాదర్

**హైదరాబాద్ :**ఓపెన్‌ఏఐ ఇంటరాక్టివ్ ఏఐ జనరేటివ్ టూల్ చాట్‌జీపీటీని ప్రారంభించినప్పటి నుంచి ఏఐపై టెక్ ప్రపంచంలో హాట్ డిబేట్ సాగుతోంది. ఏఐ భవిష్యత్‌ను నిర్దేశిస్తుందని పలువురు టెక్ నిపుణులు చెబుతుండగా, ఏఐతో కొలువుల కోత తప్పదని మరికొందరు బాంబు పేల్చుతున్నారు. ఇక మరో ఐదేండ్లలో ఏఐ మానవ మేధను అధిగమిస్తుందని ఎక్స్ చీఫ్ ఎలన్ మస్క్ స్పష్టం చేశారు. మస్క్ అంచనాతో ఏఐ గాడ్‌ఫాదర్‌గా పేరొందిన మెటా ఏఐ చీఫ్ యాన్ లికున్ విభేదించారు.అదే జరిగితే, 17 ఏండ్ల వయసున్న వ్యక్తి తరహాలో కేవలం 20 గంటల ప్రాక్టీస్‌తో డ్రైవింగ్ చేయడం నేర్చుకునే ఏఐ సిస్టమ్‌లు ప్రపంచంలో ఉన్నాయని యాన్ లికున్ చెప్పారు. మన వద్ద మిలియన్ల కొద్దీ గంటల లేబుల్ శిక్షణ డేటా ఉన్నప్పటికీ, మనకు ఇంకా



పూర్తిగా స్వయంప్రతిపత్తి, విశ్వసనీయతతో కూడిన సెల్ఫ్ డ్రైవింగ్ లేదని గుర్తుచేశారు. అత్యున్నత మేధతో కూడిన ఏఐ ఆలోచనను లికున్ కొట్టిపారేయడం ఇదే తొలిసారి కాదు. మానవులను ఏఐ అధిగమిస్తోందనే మస్క్ భయం అర్ధరహితమని గతంలోనూ లికున్ తోసిపుచ్చారు.నిర్వహణా లోపం కలిగిన విమానం కంటే ఏఐ మరింత ప్రమాదకరమని, ఇది మానవాళి విధ్వంసానికి పూనుకునే సామర్ధ్యం కలిగిఉందని టకర్ కార్ల్‌సన్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో మస్క్ పేర్కొన్నారు. అయితే మస్క్ అంచనా సరైంది కాదని నిక్ బాస్ట్రమ్ పుస్తకం సూపర్‌ఇంటెలిజెన్స్ ప్రభావంతో వారు ఇలాంటి అంచనాలు వేస్తున్నారని వెంచర్ క్యాపిటలిస్ట్ హ్యారీ స్టెబ్బింగ్స్‌కు ఇచ్చిన పాడ్‌కాస్ట్ ఇంటర్వ్యూలో లికున్ తేల్చిచెప్పారు.

# ఫేక్ డాక్యుమెంట్లతో 21 లక్షల సిమ్‌లు.. రద్దు చేసేందుకు

**హైదరాబాద్ :** దేశవ్యాప్తంగా ఫేక్ డాక్యుమెంట్లతో సుమారు 21 లక్షల సిమ్ కార్డులు జారీ అయినట్లు తమ విశ్లేషణలో తేలిందని డిపార్ట్‌మెంట్ ఆఫ్ టెలికమ్యూనికేషన్స్ తెలిపింది. ఈ మేరకు సంస్థలకు అలర్ట్ జారీ చేసినట్లు వెల్లడించింది. కొన్ని అనుమానాస్పద నంబర్ల జాబితాను విడుదల చేసి వాటి పత్రాలను తక్షణమే రీవెరిఫికేషన్ చేయాలని ఆదేశించినట్లు పేర్కొ ంది.రీవెరిఫికేషన్‌లో అవి బోగస్ ప్రూఫ్‌లని తేలితే సిమ్‌లను రద్దు చేయాలని సూచించింది. సంచార్ సాతీ కార్యక్రమం కింద దేశవ్యాప్తంగా 114 కోట్ల మొబైల్ కనెక్షన్‌లను డీవోటీకి చెందిన ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ అండ్ డిజిటల్ ఇంటెలిజెన్స్ విభాగం విశ్లేషించింది. వాటిలో 21 లక్షల సిమ్‌కా ర్డులను యాక్టివేట్ చేసుకోవడానికి తప్పుడు ధ్రువీకరణ పత్రాలను సమర్పి ంచినట్లు గుర్తించింది.వాటిలో చాలా సిమ్‌లను సైబర్ నేరాలకు వాడుతున్నట్లు అనుమానిస్తోంది. ఇవి నిరూపి తమైతే ఆ సిమ్ కార్డులను రద్దు చేయడంతోపాటు, వాటిని వినియోగించిన ఫోన్స్ కూడా పనిచేయకుండా



చేస్తామని ఏఐ అండ్ డీఐయూ డైరెక్టర్ జనరల్ ముఖేశ్ మంగళ్ వెల్లడించారు. దేశ వ్యాప్తంగా 1.92 కోట్ల మంది తొమ్మిది సిమ్‌కార్డుల పరిమితికి మించి కనెక్షన్లు తీసుకొన్నారు. వారిలో చాలామంది సర్వీస్ ప్రొవై డర్లకు ఇచ్చిన డేటాలో తప్పులున్నాయి.అసలు వినియోగదారులకు తెలి యకుండా వారి పేరిట తీసుకొనే సిమ్ కార్డులను గుర్తించి వాటిని రద్దు చేయ ంచడానికి సంచార్ సాతీ కార్యక్రమం నిర్వహిస్తున్నారు. ఆయా నెంబర్లపై ద ర్యాప్తు సహా ఇతర చర్యలకు డీవోటీ ఇప్పటికే సర్వీస్ ప్రొవై డర్లకు డెడ్‌లైన్ విధి ంచింది. వీటిని పూర్తిచేసే క్రమంలో భారీ సంఖ్యలో సిమ్‌కార్డులు డిస్‌కనెక్ట్ అవుతాయని ప్రభుత్వం భావిస్తోంది.

ఇక ఈ మొత్తం ఆపరేషన్‌లో ఏఐ అండ్ డీఐయూ సంస్థ ఇతర చట్ట సంస్థలతో కలిసి పనిచే స్తోం ది.ఇప్పటివరకు 1.8 లక్షల మొబైల్ హ్యాండ్ సెట్లను పనిచేయకుండా చేశామని అధికారులు చెబు తున్నారు. మరోవైపు తమిళనాడు డీజీపీ శంకర్ జివాల్ మాట్లాడుతూ.. 90 శాతం సైబర్ నేరాలకు తప్పుడు సిమ్‌కార్డులనే వాడుతున్నట్లు పేర్కొన్నారు.

# దేశంలో విరివిగా పెరిగిన చేపల వినియోగం.. తాజా అధ్యయనంలో వెల్లడి

**హైదరాబాద్ :**కాలం మారుతున్నా కొద్ది ప్రజల ఆహార, అభిరుచుల్లో కూడా మార్పులు వస్తున్నాయి. గత పదిహేనేళ్ల కాలంలో దేశంలో చేపల వినియోగం 81 శాతం పెరిగింది. 2005లో 4.9 కిలోలుగా ఉన్న వార్షిక తలసరి వినియోగం 2021 నాటికి 8.89 కిలోలకు పెరిగినట్లు తాజాగా జరిగిన అధ్యయనం వెల్లడి ంచింది. భారత వ్యవసాయ పరిశోధన సంస్థ లాంటి ప్రభుత్వ విభాగాలతో కలి సి వరల్డ్ ఫిష్, ది ఇంటర్నేషనల్ ఫుడ్ పాలసీ రిసెర్చ్ ఇన్‌స్టిట్యూట్ ఈ అధ్య యనం చేసింది.2005-06 నుంచి 2020-21 నడుమ జరిగిన ఈ అధ్య యనంలో.. దేశంలో చేపల ఉత్పత్తి కూడా రెట్టింపై 14.164 మిలియన్ టన్నులకు చేరినట్లు తేలింది. దేశీయ వినియోగం 2005-2006లో 82.36 శాతం ఉండగా, 2019-2020 నాటికి 83.65 శాతానికి చేరింది. మిగతా మొత్తం ఆహారేతర అవసరాలకు, ఎగుమతులకు ఉపయోగించినట్లు వెల్ల డైంది. ఇదిలావుంటే.. స్థానిక వినియోగానికి చేపలు, చేపల ఉత్పత్తుల దిగు మతి కూడా గణనీయంగా పెరిగినట్లు ఈ అధ్యయనం పేర్కొంది.స్థానికంగా లభించే, దిగుమతి చేసుకున్న చేపలను పరిగణనలోకి తీసుకుంటే.. దేశీయ మార్కెట్లో వినియోగించే చేపల మొత్తం పరిమాణం 120



శాతం పెరిగి 5.428 మిలియన్ టన్నుల నుంచి 11.924 మిలియన్ టన్నులకు పెరిగింది. తాజా అధ్యయనం ప్రకారం.. త్రిపురలో అత్యధికంగా చేపల వినియో గదారులు 99.35 ఉన్నారు. ఇక హర్యానాలో అత్యల్పంగా 20.55% మంది మాత్రమే చేపలను ఆహారంగా తీసుకుంటున్నారు. తూర్పు, ఈశాన్య రాష్ట్రా లతోపాటు తమిళనాడు, కేరళ, గోవాలలో చేపలు తినే జనాభా 90 శాతానికి పైగా ఉంది. ఉత్తరాది రాష్ట్రాలైన పంజాబ్, హరియాణా, రాజస్థాన్‌లలో ఈ గణాంకాలు 30 శాతం కంటే తక్కువగా ఉన్నాయి.కేరళ (53.5%), గోవా రాష్ట్రాల్లో రోజూ చేపలే తినేవారు ఎక్కువగా ఉన్నారు. వారానికి ఒకరోజు చేప లు తినేవారు అస్సాం, త్రిపుర రాష్ట్రాల్లో అధికంగా 69 శాతం చొప్పున ఉన్నారు. దేశంలో వార్షిక తలసరి చేపల వినియోగం 2029 2030 నాటికి 19.8 కిలోలకు పెరుగుతుందని తాజా అధ్యయనం అంచనా వేసింది. మొత్తానికి ప్రపంచవ్యాప్తంగా జనాభా వృద్ధిరేటు కంటే చేపల వినియోగం వేగంగా పెరుగుతున్నట్లు పేర్కొంది. ప్రజల్లో ఆరోగ్యస్పృహ విస్తరించడం ఇందుకు కారణంగా పరిశోధకులు అంచనా వేశారు.భారత్‌లో చేపలకు పెరుగుతున్న డిమాండుతో ప్రపంచంలో చేపలను అత్యధికంగా వినియోగిస్తున్న మూడో దేశంగా ఉన్నదని, అయితే ప్రపంచవ్యాప్తంగా చేపల సగటు వినియోగంతో పోల్చితే మనమింకా వెనుకబడే ఉన్నామని డైరెక్టర్ జనరల్ హిమాంశు పాఠక్ తెలిపారు.

# భారీగా నష్టపోయిన స్టాక్ మార్కెట్లు.. ఒక్కరోజే రూ.5 లక్షల కోట్లు మటాష్

**ముంబై :** దేశీయ స్టాక్ మార్కెట్లు కుప్పకూలాయి. 17 ఏండ్ల తర్వాత తొలిసారిగా జపాన్ సెంట్రల్ బ్యాంక్ వడ్డీరేట్లను పెంచడంతో అంతర్జాతీయ మార్కెట్లలో ఒక్కసారి అలజడి రేపింది. జపాన్ ఆర్థిక వ్యవస్థ కూడా కుంటుపడుతున్నదని వచ్చిన సంకేతాలు మదుపరులను అమ్మకాలవైపు నడిపించాయి. గ్లోబల్ మార్కెట్లకు తోడు దేశీయ సూచీలు కూడా అదే బాటపట్టాయి. నష్టాల్లో ప్రారంభమైన సూచీలు చివరి వరకు ఇదే ట్రెండ్‌ను కొనసాగించాయి. అంతర్జాతీయ మార్కెట్లకు తోడు బ్లూచిప్ సంస్థల షేర్లు తీవ్ర ఒత్తిడికి గురికావడం కూడా పతనానికి ఆజ్యంపోశాయి. ఇంట్రాడేలో 800 పాయింట్లకు పైగా నష్టపోయిన 30 షేర్ల ఇండెక్స్ సూచీ సెన్సెక్స్ ఒక దశలో 72 వేల దిగువకు పడిపోయింది. చివర్లో ఈ భారీ నష్టాలను తగ్గించు కోగలిగింది.మార్కెట్ ముగిసే సమయానికి 736.37 పాయింట్లు లేదా 1.01 శాతం నష్టపోయి 72,012.05 వద్ద ముగిశాయి. మరో సూచీ నిఫ్టీ కూడా 238.25 పాయింట్లు కోల్పోయి తన కీలక స్థాయి 22 వేల దిగువకు 21,8 17.45 వద్ద ముగిసింది. ఈవారంలోనే అమెరికా ఫెడరల్ రిజర్వు వడ్డీరేట్లపై నిర్ణయం తీసుకోనుండటం కూడా మదుపరులు వేచి చూసేధోరణి



అవలంభించారు. స్టాక్ మార్కెట్ల భారీ నష్టాలతో లక్షల కోట్ల మదుపరుల సంపద హారతి కర్పూరంలా కరిగిపోయింది. దీంతో బీఎస్‌ఈలో లిస్టైన సంస్థల మార్కెట్ విలువ రూ.4,86,777.98 కోట్లు కోల్పోయి రూ.3, 73,92,545.45 కోట్లకు పరిమితమైంది.పడేసిన టీసీఎస్‌దేశీయ స్టాక్ మా ర్కెట్లు పతనానికి ప్రధాన కారణం టీసీఎస్. బ్లాక్‌డీల్ ద్వారా 2 కోట్ల టీసీ ఎస్ షేర్లను టాటా సన్స్ విక్రయించనున్నట్లు ప్రకటించడంతో కంపెనీ షేర్లు నా లుగు శాతానికి పైగా నష్టపోయాయి. ఈ దెబ్బకు మిగతా ఐటీ రంగ షేర్లు కూడా కుప్పకూలాయి. ఇన్ఫోసిస్, విప్రో, టెక్ మహీంద్రా, హెచ్‌సీఎల్ టెక్నా లజీ షేర్లు భారీగా పతనం చెందాయి. వీటికి తోడు ఇండస్‌ఇండ్ బ్యాంక్, రిల యన్స్ ఇండస్ట్రీస్, నెస్లె, పవర్ గ్రిడ్, ఐటీసీ, టాటా మోటర్స్, అల్ట్రాటెక్ సిమెం ట్ షేర్లు కూడా దిగువకు పడిపోయాయి. కానీ, బజాజ్ ఫైనాన్స్, కొటక్ మహీంద్రా బ్యాంక్, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, బజాజ్ ఫిన్‌సర్వ్, టైటాన్, భారతీ ఎయిర్‌టెల్ షేర్లు లాభాల్లో ముగిశాయి.ఇండస్‌ఇండ్ బ్యాంక్ షేరు 3.15 శాతం తగ్గి టాప్ లూజర్‌గా నిలిచింది. దీంతోపాటు బ్యాంక్ ఆఫ్ బరో డా, ఏయూ బ్యాంక్, ఐడీఎఫ్‌సీ ఫస్ట్ బ్యాంక్, యాక్సిస్ బ్యాంక్, ఎస్బీఐ షేర్లు ఒక్క శాతానికి పైగా నష్టపోయాయి.కానీ, ఫెడరల్ బ్యాంక్, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, ఐసీఐసీఐ బ్యాంక్, కొటక్ బ్యాంక్ షేర్లు లాభాల్లో ముగి శాయి.బీఎస్‌ఈ మిడ్ క్యాప్, స్మాల్‌క్యాప్ ఇండెక్స్‌లు ఒక్క నష్టపోయాయి.

# ఎన్నికల నిబంధనల మేరకు ఎన్నికల కరపత్రాలు, ప్రచార సామాగ్రి ప్రింట్ చేయాలి

## -జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్



**మహబూబాబాద్, మార్చి 20, :**

బుధవారం రోజున కలెక్టరేట్ మినీ సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ డేవిడ్ సంబంధిత అధికా రులు జిల్లాలోని ప్రింటింగ్ ప్రెస్ యజమానులతో కలిసి పార్లమెంటు ఎన్నికల నేప థ్యంలో సమీక్ష సమావేశం నిర్వహించారు ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడు తూ ప్రజా ప్రాతినిధ్య చట్టం, 1951 లోని సెక్షన్ 127- ఏ ప్రకారం కరపత్రముల, గోడ పత్రికల, పోస్టర్ల తదితర ప్రచురణల గురించి గల నిబంధనలు పాటించా లని,ఎన్నికల ప్రచారం గురించి ముద్రించే కర పత్రములు, గోడ పత్రికలు, పోస్టర్లు, ఫ్లెక్సీ తదితర ము ద్రించే వాటిపై తప్పనిసరిగా ముద్రించే వారి పేరు ప్రచురణ కర్త చిరునామా ప్రతుల సంఖ్య ప్రింటర్ పేరు వాటిపై వుండాలనీ, పై వాటిని ముద్రించే ముందు ముద్రించే వ్యక్తి ప్రచురణ కర్త డిక్లరేషన్ రెండు ప్రతులను తనకు వ్యక్తిగతంగా తెలిసిన ఇద్దరు వ్యక్తుల సంతకములతో ప్రింటర్ కు ఇవ్వవలెనని, ముద్రణ అయిన తదుపరి అట్టి డిక్లరేషన్ ఒక ప్రతిని ముద్రించిన ప్రతితో యుక్తంగా రాష్ట్ర రాజధాని అయినచో ప్రధాన ఎన్నికల అధికారి హైదరాబాద్ వారికి జిల్లా కేంద్రంలో ముద్రించబడినచో జిల్లా కలెక్టర్ మెజిస్ట్రేట్ కు డిక్లరేషన్ ప్రతిని ముద్రించిన ప్రతితో యుక్తంగా సమర్పించాలని, ఏ రాజకీయ పార్టీ పోటీ చేసి అభ్యర్థి పై నిబంధనను ఉల్లంగించినచో 06 మాసముల వరకు జైలు శిక్ష లేదా 2వేల రూపాయల వరకు జరిమానా లేదా రెండూను విధించబ డునన్నారు. ప్రింట్ మీడియా ముఖ్యంగా వార్తా పత్రికలలో సరోగేట్ ప్రచురణలు అనగా ప్రత్యేకంగా ఒక రాజకీయ పార్టీలకు,అభ్యర్థులకు అనుకూలంగా వచ్చే వార్తా కథనాలు సంపాదకీయాలు మొదలగు వాటిపై నిశిత పరిశీలన చేయుటకు భారత ఎన్నికల సంఘం సూచనలు జారీ చేయడం జరిగినది. ప్రజా ప్రాతినిధ్య చట్టము 1951 లోని సెక్షన్ 77 1 ప్రకారం పై అట్టి వార్తా కథనాల ద్వారా జరిగే ఖర్చునుకూడా రాజకీయ పార్టీల పోటీ చేసే అభ్య ర్థుల ఎన్నికల వ్యయ ఖాతాలో నమోదు చేయవలసి వుంటుంద న్నారు.అభ్యర్థి యొక్క అనుమతి లేకుండా ప్రకటనల వార్తా కథనాలు ముద్రించడం ప్రజా ప్రాతినిధ్య చట్టం, 1951లోని సెక్షన్ 171 హెచ్ ప్రకారం నిషేధమని ప్రింట్ మీడియా వారు ఎన్నికల ప్రచారానికి సంబంధించి ప్రత్యేకంగా ఏదేని అభ్యర్థి తరపున ప్రకటనలు ఇచ్చేందుకు గాను ముద్రించే వారి పేరు ప్రచురణకర్త ముద్రించిన ప్రకటన ప్రతిని సమర్పిం చాలని, జిల్లా స్థాయి మీడియా సర్టిఫికేషన్ మానిటరింగ్ కమిటీ ఎంసీఎంసీ జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్, ఆధ్వర్యంలో ఏర్పాటు చేయడం జరిగినదనీ ఇట్టి కమిటీ 13.04.2004 గౌరవ సుప్రీమ్ కోర్ట్ ఇచ్చిన ఉత్తర్వుల రాజ్యాంగం లోని ' ఆర్టికల్ 142 ప్రకారం ఏర్పాటు చేయడం జరిగినదని, ఈ కమిటీ ప్రింట్ మీడియా లో స్థానిక వార్తా పత్రికలు, మ్యాగజైన్లు, కరపత్రములు మరియు పోస్టర్లపై పర్యవేక్షణ వుంటుం దన్నారు. అదే విధంగా ఎలక్ట్రానిక్ మీడియా అనగా రేడియో, ప్రైవేటు ఎఫ్ఎం టీవీ చానెళ్ళు కేబు ల్ నెట్ వర్క్ సోషల్ మీడి యా వాటిపై పర్యవేక్షణ వుంటుంది.ఎలక్ట్రానిక్ మీడియా కు సంబంధించి ప్రకటనలకు గాను ప్రసారం చేయబోయే వాటి వ్రాత ప్రతులు సిడి రెండు చొప్పున కమిటీకి ఆమోదం గురించి 72 గంటల ముం దు సమర్పించి అనుమతి తీసుకోవాలని అన్నారు. ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు జిల్లాలో అన్ని విభాగాల వారీగా ఎన్నికల సంఘం సూచనల ప్రకారం పకడ్బందీ చర్యలు తీసుకుంటున్నట్లు కలెక్టర్ తెలిపారు ఈ సమావేశంలో డిస్టిక్ ఎక్స్పెండిచర్ కమిటీ నోడల్ ఆఫీసర్ డిసిఓ వెంకటేశ్వర్లు, జడ్పీ డిప్యూటీ సీఈఓ నర్మదా, డి పి ఆర్ ఓ రాజేంద్రప్రసాద్ ప్రింటర్స్ వీరభద్రా చారి, యాకుబ్ రెడ్డి, రామకృష్ణ, నాగార్జున రమేష్ రాజు వి ఎన్ చారి ఈ కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు.

# మేడిపల్లి సెంటర్లో అక్రమ కట్టడాల కూల్చివేత



**(గోదావరిఖని) మార్చి 20** మేడిపల్లి చౌరస్తా సర్వీస్ రోడ్డులో అక్రమ కట్టడాలను రామగుండం నగర పాలక సంస్థ పట్టణ ప్రణాళికా విభాగం ఆధ్వర్యంలో బుధవారం తొలగించారు. రామగుండం నగర పాలక సంస్థ కమీషనర్ సి హెచ్ శ్రీకాంత్ , ఎ సి పి శ్రీనివాసరావు పర్యవేక్షించగా సానిటరీ విభాగం అధికారులు,సిబ్బంది సహకరించారు. ఎన్ టి పి సి పోలీస్ అధికారులు బందోబస్తు ఏర్పాటు చేశారు.

# గ్రామపంచాయతీ సిబ్బందికి ప్రమాద బీమా కల్పించాలి..!

## -సామాజిక సేవకుడు నిమ్మరాజుల రవి



**(గోదావరిఖని) మార్చి 20**

లింగాపూర్ గ్రామపంచాయతీ పారిశుద్ధ కార్మికులకు ఎంపీడబ్ల్యూ మరియు ఎన్ఎంఆర్ సిబ్బందికి ప్రమాద బీమా కల్పించాలని వారికి యూనిఫామ్ ఇవ్వాలని ఉద్యోగ భద్రత కల్పించాలని వారికి ఇ.ఎస్.ఐ, పి.ఎఫ్. కల్పించాలని ప్రతి నెల జీతాలు సకాలంలో అందజేయాలని కోరుతూ తనకు తాను కరిగిపోతూ సమాజ సేవలో ముందిండి వ్యవస్థను శుభ్రం చేసే పనిలో ముందు వరుసలో ఉండి ప్రజలకు మెరుగైన జీవితాన్ని అందిస్తున్న పారిశుద్ధ్య కార్మికులను పని వారిగా చూడకుండా ఉన్నతంగా గుర్తించి గౌరవిస్తూ సమాజ సేవకులుగా పరిగణించాలని కోరుతూ లింగాపూర్ గ్రామపంచాయతీ ఇంచార్జ్ కార్యదర్శి రమ్య కి వినతి పత్రం ఇచ్చిన సామాజిక సేవకుడు నిమ్మరాజుల రవి అంతేకాకుండా అలాగే దోమల నివారణకు గ్రామంలో ఫాగింగ్ చేయాలని ఈ సందర్భంగా కోరడం జరిగింది.

# వైభవంగా దుర్గామాత విగ్రహ ప్రతిష్టాపన

## -కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ దంపతులు



**(గోదావరిఖని) మార్చి 20 :**ఆలయ కమిటీ,సెక్టార్ 2,న్యూ ఫిల్టర్ బెడ్,సివిల్ డిపార్ట్మెంట్ ఆర్. జి. 1 సింగరేణి ఉద్యోగుల ఆహ్వానం మేరకు శ్రీ దుర్గా మాత అమ్మవారి విగ్రహ ప్రతిష్టాపన పూజా కార్యక్రమాలకు సతి సమేతంగా హాజరైన రామగుండం మాన్యశ్రీ ఎమ్మెల్యే మక్కాన్సింగ్ మనాలి రాజ్ ఠాగూర్ దంపతులకు ఆలయ కమిటీ నిర్వాహకులు సాదరంగా స్వాగతం పలికిన అనంతరం ఎమ్మెల్యే దంపతులను సన్మానించిన తదుపరి ఆలయ కమిటీ వారి ఆహ్వానం మేరకు దుర్గామాత విగ్రహ ప్రతిష్టాపన పూజా కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే దంపతులు ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించిన అనంతరం అమ్మవారిని కార్మికులకు ఆయురారోగ్యాలతో పాటు సుఖసంతోషాలతో పాటు విధి నిర్వహణలో ఎలాంటి ఇబ్బంది కలగకుండా కార్మికులందరికీ రక్షణగా వారిని కంటికి రెప్పలాగా కాపాడాలని ఈ సందర్భంగా ఎమ్మెల్యే దంపతులు దుర్గామాత అమ్మవారిని కోరుకోవడం జరిగినది.

ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ నిర్వాహకులతో పాటు సింగరేణి యాజమాన్యం ఉద్యోగులు, కార్మికులు, కాంగ్రెస్ పార్టీ ప్రముఖ నాయకులు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# కృష్ణానగర్ లో బి బి జి ఇన్ఫ్రా డెవలప్మెంట్ కార్యాలయం ప్రారంభం



**(గోదావరిఖని) మార్చి 20** ఎన్టిపిసి కృష్ణ నగర్ లో భరత్ గౌడ్ ఆధ్వర్యంలో బి బి జి ఇన్ఫ్రా డెవలపర్స్ ఆఫీస్ ఓపెనింగ్ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రామగుండం శాసనసభ్యులు గౌరవ శ్రీ రాజ్ ఠాగూర్ విచ్చేసి రిబ్బన్ కట్ చేసి ఓపెనింగ్ చేసి వారికి శుభకాంక్షలు తెలిపినారు,అనంతరం ఎమ్మెల్యే ని శాలువా తో సత్కరించారు,,,,ఈ కార్యక్రమం లో కార్పొరేటర్స్,కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# టీ కింగ్స్ టి స్టాల్ ను ప్రారంభించిన కె.పి.విశాల్ గౌడ్



**కుత్బుల్లాపూర్, మార్చ్ 20,**

132వ జీడిమెట్ల డివిజన్ పరిధిలోని కుత్బుల్లాపూర్ గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన టీ కింగ్స్ టి స్టాల్ ను వారి యొక్క ఆహ్వానం మేరకు ముఖ్యఅతిథిగా, కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు యువ నేస్తం ఫౌండేషన్స్ వ్యవస్థాపక అధ్యక్షులు కె.పి.విశాల్ గౌడ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా విశాల్ మాట్లాడుతూ.. యువత ఉద్యోగాల కోసం ఎదురు చూడకుండా స్వయం ఉపాధి నెలకొల్పు కోవాలన్నారు.ఈ కార్యక్రమంలో టీకింగ్స్ ప్రొప్రైటర్స్ రవీందర్ బాబు, సురేష్ బాబు,పాస్టర్స్ రాంబాబు,స్వీత్ బాబు, జాన్, చిట్టిబాబు,కాంగ్రెస్ పార్టీ నాయకులు జంగయ్య గౌడ్, ఎండి రషీద్, మురళి గౌడ్, ఊరడి వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్న సిరిసేడు గ్రామ ముదిరాజ్ సంఘ అధ్యక్షులు

## - పార్టీ కండువా కప్పి ఆహ్వానించిన వొడితల ప్రణవ్



**ఇల్లందకుంట, మార్చి 20 :**

ఇల్లందకుంట మండలం, సిరిసేడు గ్రామానికి చెందిన ముదిరాజ్ సంఘం అధ్యక్షులు రెడ్డి సారంగం. బిజెపి పార్టీకి రాజీనామా చేసి, సిరిసేడు మాజీ ఎంపీటీసీ నేరెళ్ల కుమార్ ఆధ్వర్యంలో, హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ వొడితల ప్రణవ్ సమక్షంలో, కాంగ్రెస్ పార్టీ లో తీర్థం పుచ్చుకున్నారు. కాగా, హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ వొడితల ప్రణవ్ కండువా కప్పి, పార్టీ లోకి ఆహ్వానించారు. ముదిరాజ్ సంఘం అధ్యక్షులు పుట్ట కుమారస్వామి, ఉపాధ్యక్షులు పుట్ట రాజు, మాజీ అధ్యక్షులు పుట్ట పద్మయ్య, పుట్ట చేరాలు, పుట్ట చంద్రమౌళి, పుట్ట సంపత్, పార్టీ కండువా కప్పుకొని పార్టీలో చేరారు. ఈ సందర్భంగా, ముదిరాజ్ సంఘం అధ్యక్షులు రెడ్డి సారంగం మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి తన వంతు కృషి చేస్తానని, రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో, స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అత్యధిక మెజార్టీతో గెలుపొందడానికి తమ వంతు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో, కాంగ్రెస్ నాయకులు మరిగిద్ద మొగిలి, పరకాల విజయ్, కురిమిండ్ల చిరంజీవి పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీలో చేరిన ఓసి3 ఈపి ఆపరేటర్లు



**(గోదావరిఖని) మార్చి 20**

రామగుండం ఓసి3 లో పని చేసే ఈపి ఆపరేటర్లు బుధవారం రామగుండం నియోజకవర్గ ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీ కండువ కప్పుకొని పార్టీలో చేరారు.

# రాజ్ భవన్ లో తెలంగాణ రాష్ట్ర గవర్నర్ గా సీపీ రాధాకృష్ణన్ బాధ్యతల స్వీకరణ



**హైదరాబాద్, మార్చి 20,**

బుధవారం రోజున రాజ్ భవన్ లో తెలంగాణ రాష్ట్ర గవర్నర్ గా సీపీ రాధాకృష్ణన్ బాధ్యతల స్వీకరణ కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రులు పొన్నం ప్రభాకర్, ఉత్తమ్ కుమార్ రెడ్డి, శ్రీధర్ బాబు, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, కొండా సురేఖ, తుమ్మల నాగేశ్వరరావు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు తదితరులు హాజరైనారు. బాధ్యతల స్వీకరణ తదానంతరం తెలంగాణ రాష్ట్ర గవర్నర్ సీపీ రాధాకృష్ణన్ కు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి పొన్నం ప్రభాకర్ తోపాటు ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు అభినందనలు తెలియజేశారు.

# భగత్ సింగ్ 93 వ వర్ధంతి సభలను విజయవంతం చేయండి - వాల్ పోస్టర్ ఆవిష్కరణ



**(గోదావరిఖని) మార్చి 20** కామ్రేడ్ షహీద్ భగత్ సింగ్, రాజగురు,సుకదేవ్ ల 93 వ వర్ధంతి సభలను ఈ నెల 15 నుండి 30 వరకు జరపాలని పి వై ఎల్, పి డి ఎస్ యు రాష్ట్ర కమిటీల పిలుపు లో భాగంగా ఈరోజు రామగుండం టౌన్ అంబేద్కర్ చౌక్ వద్ద గోడ ప్రతులను విడుదల చేయడం జరిగింది, ఈ సందర్భంగా ప్రగతి శీల యువజన సంఘం పి వై ఎల్ జిల్లా నాయకులు బొంతు ఆనంద్, పైడిపల్లి రమేష్ లు మాట్లాడుతూ.నేడు దేశంలో ఫాసిజం పెరిగిపోయిందని, కేంద్రంలో బిజెపి ప్రభుత్వం విద్యను మొత్తం కాషాయీకరించాలనే నేపథ్యంలో నూతన విద్యా విధానం 2020 తీసుకువచ్చారని తెలిపారు, విద్యార్థుల్లో మతోన్మాదాన్ని పెంచి పోషించడం కోసం, వారిలో అశాస్త్రీయా భావజాలాన్ని చొప్పించడం కోసం అనేక ప్రయత్నాలు చేస్తుందన్నారు, దేశంలో నిరుద్యోగం పెరిగిపోయిందని, మోడీ ఏటా రెండు కోట్ల ఉద్యోగాలు భర్తీ చేస్తామన్న హామీ నెరవేరలేదని అన్నారు, ప్రశ్నించే గొంతులపై ఉప చట్టాల ను ప్రయోగిస్తున్నారని, ఎన్నికల నేపథ్యంలో నేడు "సి ఎ ఎ" తీసుకువచ్చారని, మోడీ మతోన్మాద వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా భగత్ సింగ్ ఉద్యమ స్ఫూర్తితో ప్రభుత్వం అనుసరిస్తున్న విద్యార్థి యువజన వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా ఉద్యమాలను ఉధృతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అఖిలభారత రైతు-కూలీ సంఘం జిల్లా అధ్యక్ష, ఉపాధ్యక్షులు మేరుగు చంద్రయ్య, కొల్లూరి మల్లేష్, పి వై ఎల్ జిల్లా నాయకులు నల్లతీగల రమేష్, గొట్టె తిరుపతి, మహెందర్, ఈ బాబు, బోయపోతు సాగర్ పాల్గొన్నారు.

# బిజిగిర్ షరీఫ్ దర్గాలో, మాజీ మంత్రి ఈటల రాజేందర్ జన్మదిన వేడుకలు జరిపిన మైనార్టీ నాయకులు





**జమ్మికుంట, మార్చి 20 :** బిజీగిర్ షరీఫ్ గ్రామంలోని, హజ్రత్ సయ్యద్ ఇంకుషావలి దర్గాలో, మాజీ మంత్రి ఈటల రాజేందర్ జన్మదినం సందర్భంగా, బుధవారం రోజున దర్గాలోని సమాధులకు చాదర్లు సమర్పించిన జమ్మికుంట ముస్లిం మైనార్టీ నాయకులు. మత గురువు మౌలానా యాసీన్ ప్రత్యేక ప్రార్థనలు చేసినారు. మైనార్టీ నాయకుడు మహమ్మద్ నసిరుద్దీన్ మాట్లాడుతూ, ఈటల రాజేందర్ ఆయుఆరోగ్యం బాగుండాలని, రాబోయే పార్లమెంట్ ఎన్నికలలో మల్కాజ్గిరి నియోజకవర్గం నుండి భారీ మెజార్టీతో ఈటల రాజేందర్ గెలవాలని దర్గాలో ప్రార్థించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో, మైనార్టీ నాయకులు మొహమ్మద్ నసిరుద్దీన్, మహమ్మద్ అహ్మద్, మహమ్మద్ యాకూబ్, మొహమ్మద్ హబీబ్ తదితరులు పాల్గొన్నారు.

# ఓటీటీలోకి రాబోతున్న 'ప్రేమలు'.. స్ట్రీమింగ్ ఎప్పుడంటే.?

మలయాళం నుంచి వచ్చి తెలుగులో బ్లాక్ బస్టర్ అయిన చిత్రం ప్రేమలు తెలంగాణ, హైదరాబాద్ బ్యాక్‌డ్రాప్‌లో రొమాంటిక్ కామెడీ ఎంటర్‌టైనర్‌గా వచ్చిన ఈ చిత్రంమాలీవుడ్‌లో విడుదలై ఒక్క కేరళలోనే రూ.100 కోట్లకు పైగా వసూళ్లను రాబట్టింది. ఇదే సినిమాను తెలుగులో రాజమౌళి తనయుడు ఎస్ఎస్ కార్తికేయ ప్రేక్షకుల ముందుకు తీసుకువచ్చాడు. మార్చి 08న తెలుగులో విడుదలైన ఈ చిత్రం ఇక్కడ కూడా పాజిటివ్ రెస్పాన్స్‌తో దూసుకుపోతుంది. ఇప్పటివరకు తెలుగులో రూ.12 కోట్లకు పైగా వసూళ్లను తీసుకువచ్చింది. అయితే తాజాగా ఈ సినిమాకు సంబంధించి ఓటీటీ అప్‌డేట్ వచ్చింది.ప్రముఖ ఓటీటీ వేదిక డిస్నీ ప్లస్ హాట్‌స్టార్‌లో ఈ సినిమా మార్చి 29 నుంచి మలయాళంతో పాటు తెలుగు, తమిళ భాషల్లో స్ట్రీమింగ్ కానున్నట్లు సమాచారం. కాగా దీనిపై చిత్రయూనిట్ నుంచి ప్రకటన అధికారిక ప్రకటన రావాల్సి ఉంది.ప్రముఖ మలయాళ నటుడు ఫహద్ ఫాజిల్ నిర్మించిన ఈ సినిమాను గిరీష్ ఏడీ దర్శకత్వం దర్శకత్వం వహించగా.. నస్లేన్, మమితా, అల్తాఫ్ సలీమ్, మీనాక్షి రవీంద్రన్, అఖిల భార్గవన్ ప్రధాన పాత్రలు పోషించారు. అయితే ఈ సినిమా షూటింగ్ సగానికి పైగా హైదరాబాద్‌లోనే జరుపుకోవడం విశేషం. కేరళ నుంచి తెలంగాణకు జాబ్ చేయడానికి వచ్చిన మలయాళీలు ఇక్కడ ఎలా ఉన్నారు అనే చిన్న కాన్సెప్ట్‌తో ఈ సినిమా వచ్చింది.





# ఘనంగా పూజా కార్యక్రమాలు

## పూర్తి చేసుకున్న 'ఆర్‌సీ 16'..

## ఫోటోలు వైరల్

మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ అభిమానులు ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న సమయం రానే వచ్చింది. రామ్ చరణ్ 'ఉప్పెన' డైరెక్టర్ బుచ్చిబాబు సాన కలయికలో 'ఆర్‌సీ 16' అనే ప్రాజెక్ట్ తెరకెక్కుతున్న విషయం తెలిసిందే. ఈ సినిమాలో హీరోయిన్‌గా బాలీవుడ్ బ్యూటీ జాన్వీ కపూర్ నటించనుండగా తాజాగా ఈ ప్రాజెక్ట్ బుధవారం పూజా కార్యక్రమాలు పూర్తిచేసుకుంది.ఈ సినిమా లాంఛింగ్ ఈవెంట్ హైదరాబాద్‌లో ఘనంగా జరుగగా.. ఈ వేడుకకు ముఖ్య అతిథులుగా ఆస్కార్ అవార్డు విజేత ఏ.ఆర్ రెహమాన్‌తో పాటు, మెగాస్టార్ చిరంజీవి, అల్లు అరవింద్, బోనీ కపూర్ రామ్ చరణ్ సందడి చేశారు.

మరోవైపు ఈ సినిమాకు 'పెద్ది' అనే టైటిల్ ఫిక్స్ చేసినట్లు వార్తలు వస్తున్నాయి.ఉత్తరాంధ్ర స్పోర్ట్స్ బ్యాగ్‌డ్రాప్‌తో వస్తున్న ఈ చిత్రాన్ని మైత్రీమూవీ మేకర్స్ సమర్పిస్తున్నది. వృద్ధి సినిమాస్, సుకుమార్ రైటింగ్స్ సంస్థలపై వెంకటసతీశ్ కిలారు అత్యంత భారీ వ్యయంతో నిర్మించనున్నారు. యూనివర్సల్ అప్పీల్ ఉండే పవర్‌ఫుల్ స్క్రిప్ట్‌ని బుచ్చిబాబు సిద్ధం చేశారని యూనిట్ సభ్యులు తెలిపారు. త్వరలోనే ఈ సినిమా షూటింగ్ మొదలు కానుంది.



# సెన్సార్ కంప్లీట్ చేసుకున్న శ్రీవిష్ణు 'ఓం భీమ్ బుష్'

టాలీవుడ్ యువ నటులు శ్రీవిష్ణు, రాహుల్ రామకృష్ణ, ప్రియదర్శి ప్రధాన పాత్రల్లో నటిస్తున్న తాజా చిత్రం 'ఓం భీమ్ బుష్' లాజిక్.. ఓన్లీ మ్యాజిక్ అనేది ఈ సినిమా ఉపశీర్షిక. రీతూవర్మ హీరోయిన్‌గా నటిస్తుంది. కామెడీ ఎంటర్‌టైనర్‌గా రానున్న ఈ సినిమాకు 'హుషార్' ఫేమ్ శ్రీ హర్ష కొనుగంటి దర్శకత్వం వహిస్తున్నాడు. ఇప్పటికే మూవీ నుంచి టీజర్‌తో పాటు ట్రైలర్ విడుదల చేయగా.. యూట్యూబ్‌లో రికార్డు వ్యూస్‌తో దూసుకుపోతుంది. ఇక ఈ సినిమా మార్చి 22న




ప్రేక్షకుల ముందుకు రానుండగా తాజాగా సెన్సార్ కంప్లీట్ చేసుకుంది.సెన్సార్ బోర్డ్ ఈ సినిమాకు యు/ఎ సర్టిఫికేట్ ఇచ్చింది. ఇక ఈ సినిమాలో రీతు వర్మ, ప్రీతి ముకుందన్, అయేషా ఖాన్ హీరోయిన్స్ గా నటిస్తున్నారు. శ్రీకాంత్ అయ్యంగార్, ఆదిత్య మీనన్, మరియు రచ్చ రవి ఈ సినిమాలో కీలకమైన పాత్రలో కనిపించనున్నారు.ఈ సినిమా కథ విషయానికి వస్తే.. గుప్త నిధులు కోసం సైంటిస్టులమని చెప్పి భైరవపురం అనే గ్రామంలో అడుగుపెట్టిన ముగ్గురు యువకుల కథ ఈ సినిమా.

# డీజే టిల్లుని మించేలా..



'డీజే టిల్లు రిలీజ్ సమయంలో సినిమాపై అంతగా అంచనాలు లేవు. అందుకే టీమ్ అంతా ఎలాంటి ఒత్తిడి లేకుండా పని చేశాం. కానీ 'టిల్లు స్వేర్' పై మాత్రం ఇప్పటికే భారీ అంచనాలేర్పడ్డాయి. దాంతో మాపై బాధ్యత పెరిగింది. అందరం కలిసి గొప్ప చిత్రాన్ని అందించేందుకు ప్రయత్నించాం. తప్పకుండా ఈ సినిమా మీ అంచనాలను అందుకుంటుంది' అన్నారు సిద్ధు జొన్నలగడ్డ. ఆయన కథానాయకుడిగా మల్లిక్ రామ్ దర్శకత్వంలో సూర్యదేవర నాగవంశీ నిర్మిస్తున్న 'టిల్లు స్వేర్' చిత్రం ఈ నెల 29న ప్రేక్షకుల ముందుకురానుంది.అనుపమ పరమేశ్వరన్ కథానాయికగా నటించింది. ఈ సినిమాలోని 'ఓ మై లిల్లీ' అనే పాటను సోమవారం విడుదల చేశారు. అచ్చు రాజమణి స్వర పరచిన ఈ పాటను శ్రీరామ్‌చంద్ర ఆలపించారు. సిద్ధు, రవి ఆంథోని రచించారు. ఈ సందర్భంగా నిర్మాత సూర్యదేవర నాగవంశీ మాట్లాడుతూ 'వేసవి సీజన్‌లో తొలి చిత్రం కాబట్టి మాకు కలిసొస్తుందనే నమ్మకం ఉంది. ఈ సినిమాలో యువతతో పాటు ఫ్యామిలీ ప్రేక్షకుల్ని అలరించే అన్ని అంశాలుంటాయి. ప్రచార చిత్రాలకు అద్భుతమైన స్పందన లభిస్తున్నది' అన్నారు. ఈ సినిమా రిలీజ్ కోసం తాను కూడా ఆతృతగా ఎదురుచూస్తున్నానని కథానాయిక అనుపమ పరమేశ్వరన్ చెప్పింది. సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ సంస్థలు ఈ చిత్రాన్ని తెరకెక్కించాయి.


# టిల్లన్న మ్యాడ్ పార్టీ షురూ.. అనుపమ పరమేశ్వరన్ పోస్ట్ వైరల్




టాలీవుడ్ యువ హీరో సిద్దు జొన్నలగడ్డ అనుపమ పరమేశ్వరన్ కాంబినేషన్‌లో వస్తోన్న మోస్ట్ ఎవెయిటెడ్ ప్రాజెక్ట్ టిల్లు 2 నరుడా డోనరుడా ఫేం మల్లిక్‌రామ్ దర్శకత్వం వహిస్తున్నాడు. మార్చి 29న థియేటర్లలో గ్రాండ్‌గా విడుదల కానుంది. ఈ నేపథ్యంలో ఇప్పటికే ప్రమోషనల్ ఈవెంట్స్‌తో బిజీగా ఉంది సిద్దు టీం. తాజాగా అనుపమ పరమేశ్వరన్ టిల్లన్న మ్యాడ్ పార్టీ ఇంకో 9 రోజుల్లో షురూ అవుతుంది.టిల్లు 2 మార్చి 29న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో గ్రాండ్‌గా విడుదలవుతుంది..అంటూ కొత్త పోస్టర్ షేర్ చేసుకుంది. ఈ లుక్ నెట్టింట ట్రెండింగ్ అవుతోంది. ఇప్పటికే షేర్ చేసిన టిల్లు 2 గ్లింప్స్‌తోపాటు టికెటే కొనకుండా, రాధికా రాధికా పాటలు నెట్టింట వైరల్ అవుతున్నాయి. మరోవైపు రీసెంట్‌గా రిలీజ్ చేసిన సాంగ్‌కు మంచి స్పందన వస్తోంది..సిద్దు, అనుపమ పరమేశ్వరన్ ట్యాక్సీ రైడ్ సీన్‌తో గ్లింప్స్ షురూ కాగా.. టిల్లుకు బర్త్ డే విషెస్ చెప్పిన హీరోయిన్..గతేడాది నీ పుట్టినరోజు నువ్వెక్కడున్నావ్ అని అడుగుతుంది. ఆ తర్వాత ఫస్ట్ పార్టు సీన్లను మరోసారి చూడొచ్చు. మేం మా ఫ్రెండ్స్ అంతా కలిసి సినిమా చూసినం. నల్లమల ఫారెస్ట్.. నల్లచీర..ఏ ఫిలిం బై రాధిక.. ఏవో పాత జ్ఞాపకాలు నావి..

పాతయేగానీ తీపియైతే కావు.. అంటూ సిద్దు డైలాగ్స్ చెబుతూ అందరినీ ఇంప్రెస్ చేస్తున్నాడు.టిల్లు 2 నుంచి ఇప్పటికే లాంఛ్ చేసిన ఫన్ ట్రాక్ వీడియోతోపాటు టికెటే కొనకుండా పాటలకు సూపర్ రెస్పాన్స్ వస్తోంది. సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ బ్యానర్‌తో అసోసియేట్ అవుతూ నిర్మిస్తోన్న ఈ మూవీకి రామ్ మిర్యాల సంగీతం అందిస్తున్నాడు. ఈ చిత్రంలో మురళీధర్ గౌడ్, ప్రణీత్ రెడ్డి ఇతర కీలక పాత్రల్లో నటిస్తున్నారు.

# ఓటీటీలోకి హృతిక్ రోషన్ 'ఫైటర్'.. స్ట్రీమింగ్ ఎప్పుడంటే.?




బాలీవుడ్ స్టార్ హీరో హృతిక్ రోషన్ నటించిన తాజా చిత్రం ఫైటర్ .సిద్దార్థ్ ఆనంద్ దర్శకత్వంలో వచ్చిన ఈ చిత్రంలో దీపికా పదుకొనే కథనాయికగా నటించగా.. అనిల్ కపూర్ కీలక పాత్రల్లో నటించారు. ఈ చిత్రం రిపబ్లిక్ డే కానుకగా జనవరి 25నప్రేక్షకుల ముందుకు వచ్చి డిజాస్టర్‌గా నిలిచింది. ఇదిలావుంటే.. తాజాగా ఈ చిత్రం ఓటీటీ లాక్ చేసుకుంది.ప్రముఖ ఓటీటీ దిగ్గజం నెట్ ఫ్లిక్స్ వేదికగా మార్చి 21 నుంచి అందుబాటులోకి రానుంది. ఈ విషయాన్ని నెట్ ఫ్లిక్స్ ఎక్స్ వేదికగా వెల్లడించింది. ఈ సినిమాలో హృతిక్ రోషన్ స్క్వాడ్రన్ లీడర్ షంషేర్ పఠానియా (పాటీ)గా కనిపించనుండగా.. స్క్వాడ్రన్ లీడర్ మిన్నిగా (దీపికా పదుకొనే).. గ్రూప్ కెప్టెన్ రాకేష్ జై సింగ్ పాత్రలో అనిల్ కపూర్ కనిపిం చను న్నాడు. ఈ మూవీని వయాకామ్ 18 స్టూడి యోస్- మార్‌ఫ్లిక్స్ పిక్చర్స్ సంయుక్తంగా నిర్మించాయి.ఈ సినిమా కథ విషయానికి వస్తే.. ఇండియన్ ఎయిర్ ఫోర్స్ లో సంషేర్ పఠానియా అలియాస్ పాటీ (హృతిక్ రోషన్) స్క్వాడ్రన్ లీడర్‌గా పనిచేస్తుంటాడు. తనకు అప్పజెప్పిన బాధ్యతలను నిర్విఘ్నంగా నిర్వర్తించే క్రమంలో.. కొన్ని నియమ, నిబంధలను దాటి సాహసాలు చేస్తాడు. ఈ క్రమంలో జరిగిన ఓ ఘటనకు అతను బాధ్యుడని నింద పడుతుంది.

అయితే రెండేళ్ల తర్వాత మళ్లీ ఓ ఆపరేషన్ కోసం శ్రీనగర్ వస్తాడు పాటీ. ఈ క్రమంలోనే పుల్వామాలో తీవ్రవాద దాడి తర్వాత ఇండియన్ ఎయి ర్ ఫోర్స్.. పాకిస్తాన్‌లోని టెర్రరిస్ట్ క్యాంపుపై సర్జికల్ స్ట్రైక్ చేస్తుంది. అయితే అనుకోకుండా ఓ సుఖోయ్ యుద్ధ విమానం పాక్ ఆర్మీకి చిక్కుతుంది. దానిలో ఇద్దరు పైలెట్లు ఉంటారు. వాళ్లను ప్రాణాలతో వెనక్కి తీసుకు రావడం కోసం ఇండియన్ ఎయిర్ ఫోర్స్ ఏం చేసింది? పాటీ మళ్లీ రూల్స్ ను క్రాస్ చేశాడా ? అనేది తెలియాలంటే సినిమా చూడాల్సిందే.

Owner, Editor, Printed & Published : Gillala Buchi Reddy 12-114/1/85, Krishna Sai Nagar, Peerzadiguda, Medipally Mandal, Medchal-Malkajgiri District -500098. Telangana. Printed at S.A Printers,D-No. 3-92 Shed No 2, Sy No 45 & 49, Sadasiv Nagar, Narapally Village, Ghatkasar Mandal, Medchal-Malkajgiri District -500098, Telangana, RNI NO : TELTEL/2023/86487 Cell: 8125972476. website : quicktodaynews@gmail.com, e-mail : gbuchireddy79@gmail.com